# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 27 డిసెంబర్ 2023 | 16 పేజీలు


## కరీంనగర్‌లో ముగ్గురు మంత్రుల పర్యటన

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: రాష్ట్ర ఇరిగేషన్, సీఏడి పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు కరీంనగర్‌లో నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమం రివ్యూ సమావేశమునకు హాజరవుతున్నారని జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. బుధవారం 27వ తేదీన ఉదయం 11 గంటలకు నిర్వహించి ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌లు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగరేణి ఎన్నికలు




- ప్రశాంతంగా ముగిసిన ప్రచారం
- రంగంలోకి దిగిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే
- కోల్‌బెల్ట్ ఏరియాలో ముందుకు పోతున్న ఐఎన్‌టియుసి
- ప్రత్యామ్నాయంగా సిపిఐ, ఎఐటియుసి నేతల ప్రచారం
- గుర్తింపు కోసం ఇద్దరి పోటా పోటీ

గోదావరిఖని, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో కొనసాగుతున్న అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ సంస్థలో నేడు ఎన్నికలు జరుగనున్నాయి. సంస్థలో ఏడవ సారి జరుగుతున్న ఈ ఎన్నికలలో అనూహ్య పరిణామాలు ఉత్పన్నమయ్యాయి. 2017వ సంవత్సరంలో జరిగిన తరువాత అనేక వాయిదాల తరువాత ఇప్పుడు ఎన్నికలు జరగడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈసారి జరిగే ఎన్నికలలో ఐఎన్‌టియుసి, ఎఐటియుసి గుర్తింపు హోదా కోసం పోటీ పడుతుండగా, అస్సలు ఎవ్వరూ ఊహించని విధంగా ప్రధాన పోటీలో ఉండాల్సిన తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎన్నికలలో ప్రచారానికి దూరంగా ఉందని భావిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఎఐటియుసి అనుబంధ సంస్థ అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఐఎన్‌టియుసి అనుబంధ సంఘం అయిన సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ దాదాపుగా సింగరేణి విస్తరించి ఉన్న పదకొండు డివిజన్లలో ముఖా ముఖిగా పోరాటాలు చేస్తుంది.

### పరిశ్రమల స్థాపనలో తెలంగాణను
# అగ్రగామిగా నిలుపుతాం

- ఫాక్స్‌కాన్ ప్రతినిధి బృందంతో ప్రభుత్వం చర్చలు
- రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు




మంథని – ప్రభాతవార్త: దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని పరిశ్రమల స్థాపనలో అగ్రగామిగా నిలిచే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషిచేస్తుందని రానున్న రోజుల్లో ప్రపంచ పారిశ్రామి వేత్తలను ఆకట్టుకునే విధంగా ఐటీ, పరి శ్రమలకు సంబంధించిన పాలసీని రూపొందిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి ఫాక్స్ కాన్‌కు చెందిన హాన్‌హాయ్ ప్రెసిషన్ ఇండ్రస్టీస్ ప్రతినిధి వీలీ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో భేటి అయి పలు వ్యాపార వాణిజ్య అంశాలపైన చర్చించారు.

### జిల్లాలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలను
# కట్టుదిట్టంగా నిర్వహించాలి



- ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో సభల నిర్వహణ
- ప్రతి రోజు రెండు షిఫ్టులలో ప్రజాపాలన గ్రామ సభలు
- మహలక్ష్మీ, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత దరఖాస్తుల స్వీకరణ
- ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలి
- దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తులు నింపుకుని గ్రామ సభకు వచ్చేలా చర్యలు
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి
- ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

2 లో..

# దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకుంటా

- భక్తులకు అవసరమైన బోట్లు ఏర్పాటు చేయిస్తా
- అధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్
- వరదవెల్లిలో పడవపై వెళ్లి స్వామివారిని దర్శించుకున్న సంజయ్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లిలోని దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చెప్పారు.



# నేడు సింగరేణి ఎన్నికలు

**మొదటి పేజీ తురువాయి..**

అలాగే సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు ప్రచారం విస్తృతంగా చేశారు. యువకులు, సిపిఐ నాయకులు, మహిళలు ప్రచారం చేస్తున్నారు. కార్మిక సంఘం ప్రస్తుతం మనుగడలో ఉన్న దృష్ట్యా ఎఐటియుసి ఈ ఎన్నికలలో బలమైన యూనియన్‌గా ఉన్నదని భావిస్తున్నారు. ఇక ఐఎన్‌టియుసి అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ప్రధానంగా ప్రచారం నిర్వహిస్తుంది. ఐఎన్‌టియుసి పక్షాన రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ కూడా రెండు రోజులుగా బొగ్గు గనులలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం పక్షాన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో గత పది సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు టిబిజికెఎస్ నాయకులు సింగరేణి సంస్థను జేబు సంస్థగా వాడుకున్నారని సింగరేణి చరిత్రలో ఏనాడూ లేని విధంగా వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తీవ్రంగా విమర్శించారు. ఇంత కాలం సింగరేణి సంస్థను జేబు సంస్థగా వాడుకొని కార్మికుల డబ్బులు దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి



నాయకులు బిఆర్ఎస్ నాయకులపై తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారు. బొగ్గు గనులపై జరిగే సభలు, సమావేశాలలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకుల అవినీతిని ఎండగడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి నాయకుల ఆరోపణలకు కార్మిక వర్గంలో ఆసక్తి కరమైన చర్చ జరుగుతుంది. ఈ సారి జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ నాయకులు ప్రధానమైన పదవులకు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు. దాదాపుగా సింగరేణిలో జరిగే ఈ ఎన్నికలు అన్ని రాజకీయ పార్టీలకు, ప్రముఖ కార్మిక సంఘాలకు అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారైంది.

# జిల్లాలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**మొదటి పేజీ తురువాయి..**

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీలో, మున్సిపల్ వార్డుల్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్‌లు ఎన్ ఖీమ్యానాయక్, పూజారి గౌతమిలతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలకు సంబందించి సన్నాహక ఏర్పాట్లపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్‌లు, తహసీల్దార్‌లు, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ్యా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహాలక్ష్మీ, చేయూత పథకాలక సంబందించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని తెలిపారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, సభలలో పాల్గొనే సిబ్బంది సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలకు సంబందించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒక రోజు ముందగానే వస్తాయని గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకుని గ్రామసభకు వచ్చేలా చ్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయితీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్‌లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలన్నారు. గ్రామ సభల నిర్వహణకు సంబందించిన షెడ్యూల్ అందించడం జరుగుతుందని ప్రజాపాలన నిర్వహణపై మండల స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీలో, మున్సిపల్ వార్డులలో ప్రజా పాలన సభ ఎప్పుడు నిర్వహిస్తున్నామనేది ప్రజలకు తెలియజేయాలని మున్సిపాలిటీలలో పారిశుద్య సిబ్బందిచే ప్రచారం చేయాలని కలెక్టర్ వివరించారు. ప్రజా పాలన సభ నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని తాగునీరు, టెంట్, కుర్చీలు, అవసరమైన బల్లలు ఏర్పాటు చేయలన్నారు. ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళలు, పురుషులు,




వయోవృద్దులు, వికలాంగులకు వేర్వేరుగా కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ పెర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు స్వీకరించాలని ఆదార్, రేషన్ కార్డు జత చేసేలా చూడలన్నారు. ప్రభుత్వం నుంచి దరఖాస్తు పారంలు అందిన వెంటనే మండలాలకు పంపిణీ జరిగే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి రోజు ప్రజాపాలన సభలలో తీసుకునే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని, ప్రతి ఒక్క దరఖాస్తును స్వీకరించాలన్నారు. దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణఖు ప్రజాప్రతినిధులకు ఆహ్వానించాలన్నారు. ప్రతి గ్రామ పంచాయితీ, మున్సిపల్ వార్డులలో ప్రజాపాలన సభల నిర్వహణకు ఇంచార్జిలను ఏర్పాటు చేయాలని గ్రామ సభలో ఎన్ని కౌంటర్‌లు ఏర్పాటు చేయాలి, కౌంటర్‌లలో ఎవరు విధులు నిర్వహించాలని మొదలుకొని ప్రతి అంశం ప్రణాళిక బద్దంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. గ్రామ సభలలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు ఆస్కారం లేకుండ పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ భాద్యులుగా ఉన్న ఆర్‌డిఓలు నియోజకవర్గ స్థాయిలో సంబందిత అధికారులతో సమీక్షించి గ్రామసభ నిర్వహించే వేదికలలో సరిపడా మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. ప్రతి వేదిక వద్ద ఆశ్వాను ఉంచి పస్ట్ ఎయిడ్ కిట్ ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామ సభల నిర్వహణ ఏర్పాట్లకు అవసరమైన నిధులను విడుదల చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఆనంద్ కుమార్, మధుసూదన్ రెడ్డి, జడ్పీ సిఈఓ గౌతం రెడ్డి, జిల్లా రవాణ అధికారి కొండల్ రావు, జిల్లా పౌర సంబందాల అధికారి జితేందర్ రెడ్డి, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# నర్మాల గ్రామంలో మిడిల్ ఫోల్స్ ఏర్పాటు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల పరిధిలోని పలు గ్రామాలలో అవసరమున్న చోట మిడిల్ ఫోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని నర్మాల గ్రామంలో రెండు లక్షల వ్యయంతో మిడిల్ ఫోల్స్‌ను ఏర్పాటు చేశారు. లూజు వైర్లు ఉన్న చోట మిడిల్ ఫోల్స్ ఏర్పాటుతో గ్రామంలో ఇప్పటివరకు ఉన్న సమస్యలు తీరనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజులతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పరిశ్రమల స్థాపనలో తెలంగాణను

# అగ్రగామిగా నిలుపుతాం

**మొదటి పేజీ తురువాయి..**




ఈ సందర్భంగా ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ దేశంలోనే ఐటీ,పరిశ్రమలను తెలంగాణలో నెలకొల్పేవిధంగా అందరిని ఆకట్టుకునే విధంగా పాలసీని రూపొందించనున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల అనుమతులు వాటికి వసతి సౌకర్యముల కల్పనలో పారిశ్రామిక వేత్తలకు పూర్తి సహాయ సహాకారాలు తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచే విధంగా తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసుకుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ శాంతి కుమారి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకుంటా

**మొదటి పేజీ తురువాయి..**


వరదవెల్లి ప్రాంతాన్ని ప్రసిద్ధి చెందిన అధ్యాత్మిక, పర్యాటక క్షేత్రంగా



తీర్చిదిద్దుతానని చెప్పారు. భక్తులకు అవసరమైన పడవలను కూడా అందించేందుకు సిద్ధమని తెలిపారు. త్రిమూర్తుల స్వరూపమైన దత్తాత్రేయ స్వామి జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్ కుమార్ మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని వరదవెల్లి గ్రామంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, స్థానిక నేతలతో వెళ్లి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పురాతన దేవాలయమైన దత్తాత్రేయ స్వామివారిని దర్శించుకున్నా, స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు తీరుతాయనే విశ్వాసం భక్తుల్లో ఉంది. దత్తాత్రేయ జయంతి సందర్భంగా మూడు రోజులు ఉత్సవాలు నిర్వహిస్తారు. స్వామివారిని దర్శించుకోవడం దారి లేకపోవడం, సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల భక్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో దేవాలయ కమిటీ విజ్ఞప్తి మేరకు దత్తాత్రేయ ఆలయాన్ని దత్తత తీసుకునేందుకు సిద్ధంగా ఉన్న, అట్లాగే ఈ ప్రాంతాన్ని ప్రసిద్ధి చెందిన ధార్మిక క్షేత్రం, పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని, అట్లాగే భక్తులు వెళ్లడానికి బోట్లు సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నానని, అవకాశమిస్తే ఈ దేవాలయాన్ని దత్తత తీసుకుని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని చెప్పారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుపై రూరల్ ఏసీపీ విచారణ

**మానకొండూర్, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన కన్నం రాజేశ్వరి అనే దళిత మహిళపై కులం పేరుతో దూషించడమే కాకుండా బెదిరింపులకు గురిచేశాడని ఇదే గ్రామానికి చెందిన కొత్తకొండ సదయ్య అనే వ్యక్తిపై రాజేశ్వరి ఈనెల 18న ఇచ్చిన ఫిర్యాదుమేరకు సదయ్యపై ఎస్సీ, ఎస్టీ కేసు మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఎస్సీ, ఎస్టీ కేసుపై కరీంనగర్ రూరల్ ఏసీపీ టీ.కరుణాకర్‌రావు మంగళవారం విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంట మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్‌కు వినతి

మిర్యాలగూడ,డిసెంబర్ 26 ప్రభాతవార్త

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, మెస్‌చార్జీలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7792 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురీయంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. అదే విధంగా సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు బకాయి ఉన్న మెస్‌చార్జీలు చెల్లించాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసి బస్సుల్లో పేద విద్యార్థులకు ఉచిత ప్రయాణం కల్పించాలన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాల్లో ఉన్న గురుకులాలు, కస్తూర్బాలు, సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల



నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్రా సైదానాయక్, జిల్లా కమిటి సభ్యులు జగన్, వీరన్న, సంపత్, సుమాన్, ఎస్ఎఫ్ఐ నాయకులు మనోహర్, అనిల్, కోటేష్, అఖిల్, సంతోష్,సాయి, అనంద్‌ప్రసాద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎల్‌పి మాజీ నేత జానారెడ్డికి ఘన సన్మానం

మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త



రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ అధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడకు వచ్చిన సిఎల్‌పి మాజీ నేత కుందూరు జానారెడ్డిని మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగారు కుశలయ్య, రేపాల మధుసూదన్‌తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దైద సంజీవరెడ్డి, పయిడిమర్రి నర్సింహారావు, మండల సీనియర్ నాయకులు జగ్గారెడ్డి, రైస్‌మిల్లర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కుటుంబ సభ్యులను పరామర్శించిన జానారెడ్డి

మిర్యాలగూడ క్రైం,డిసెంబర్ 26 ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ను మంగళవారం మాజీ సిఎల్‌పి నేత కుందూరు జానారెడ్డి పరామర్శించారు. ఇటీవల బిఎల్ఆర్ మాతృమూర్తి వెంకట్రావమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మిర్యాలగూడలోని బిఎల్ఆర్ నివాసానికి జానారెడ్డి చేరుకొని బిఎల్ఆర్ తల్లి వెంకట్రావమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్ఆర్‌తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిలుకూరి బాలు, తమ్మడబోయిన అర్జున్, జలందర్‌రెడ్డి,



కౌన్సిలర్లు రుణాల్‌రెడ్డి, రామకృష్ణతో పాటు అమృతారెడ్డి, ఎంఎ సలీం, బంటు లక్ష్మీనారాయణ, పాతూరి ప్రసాద్, పోలగాని వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్టీసిలో డయల్ యువర్ డిఎం

మిర్యాలగూడ, డిసెంబర్ 26 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఆర్టీసి డిపో పరిధిలో ఈనెల 27న బుధవారం ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు డయల్‌యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్టీసి డిపో మేనేజర్ బొల్లెద్దు పాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణ, పరిసర గ్రామాల ప్రయాణికులకు బస్సు సౌకర్యాలు,పలు సలహాలు, సూచనలు సెల్: 9959226308 నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

## బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడేది కమ్యూనిస్ట్ పార్టీలే

### -సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికోసం నిరంతరం పోరాటాలు నిర్వహించేది కమ్యూనిస్ట్ పార్టీలేనని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్ అన్నారు.సిపిఐ 99వ వ్యవస్థాక దినోత్సవం సందర్భంగా నేరేడుచర్లలో మంగళవారం ఆయన జెండా ఎగురవేసిన అనంతరం మాట్లాడుతూ1917 రష్యాలోవిజయవంతమైన అక్టోబర్ సోషలిస్ట్ మహావిప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్ట్‌పార్టీ సిపిఐ ఆవిర్భవించిందిఅని భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతుల ు,బడ ుగు,బ లహీన వర్గాలు, మహిళలు ,కార్మికులు ,పేద,మధ్య తరగతి ప్రజానీకంకోసం మహోజ్వల పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐదని పేర్కొన్నారు.దున్నేవానికే భూమి అనే నినాదంతో తెలంగాణ సాయుధపోరాటం చేసి 10లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సిపిఐది అన్నారు.చట్ట సభలలో సీట్లు ఉన్నా లేకపోయినా శ్రామిక జనావళికోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్ట్‌పార్టీఒక్కటేనని నేడుపెట్టుబడిదారీ విధానం ఎంతప్రమాదకరమైందో దేశప్రజలు గమనిస్తున్నారని ఆరోపించారు.ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు,మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అమరారపు పున్నయ్య,వ్య.కా.సంజిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,మహిళ సమాఖ్య జిల్లావర్కింగ్ ఎ. లక్ష్మి,చిలకరాజు శ్రీను,ఊదర వెంకన్న,శ్రీపాద శ్రీనివాసరావు,కొండ అంజయ్య,అంబటి భిక్షం,తోట గోపి,శీలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీదే: బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 26 ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వార్షికోత్సవం మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్‌రోడ్డులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు పార్టీ జెండాను అవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాల నుండి కార్మికుల, కర్షకుల, బడుగు బలహీనవర్గాల కోసం ప్రజాపోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐ పార్టీకి దక్కిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పలు ప్రజా పోరాటాలు నిర్వహించిందన్నారు. దేశంలో ఉన్నటువంటి అన్ని కమ్యూనిస్టు పార్టీలు ఏకం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి సయీద్, దీరావత్ లింగానాయక్, మండల సమితి సభ్యులు వల్లపట్ల వెంకన్న, గోగుల యాదగిరి, గువ్వల అంజయ్య, బంటు రాజేశ్వరి, షమీం, లింగంపల్లి సైదమ్మ, గువ్వల మట్టయ్య, జయలక్ష్మి, కళావతి, బంటు లక్ష్మమ్మ, కడారి శ్రీను, కళావతి,వెన్నెల, వెంకన్న, రాము పాల్గొన్నారు.



## కన్నులపండువగా క్రిస్మస్ ఉత్సవాలు

మేళ్ళచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్లచెరువులోగల అన్నిచర్చిలలో,మండలంలోని అన్ని గ్రామాల్లోగల చర్చిల్లో మంగళవారం క్రిస మ్మస్ ఉత్సవా లు,కొవొ వ్వత్తులవెలిగింపు, ప్రార్ధనలు,కేకలు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుతూ ఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వ హించారు.గ్రామ పురవీధుల్లో ఊరేగింపులు,పలు సా ంస్కృతిక కార్య క్రమాలు కన్నుల పండువగా జరిగాయి.ఈ కార్య క్రమాల్లో చర్చిల ఫాదర్లు,ప్రజ ాప్రతినిధు లు,భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్ళచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళాసమేత శ్రీవెంకటేశ్వరసా ్వమి ఆల యం లో,శ్రీపంచముఖఆంజనేయస్వామి ఆలయంలో,శ్రీనగర్‌కాలనీలో వేంచేసి యున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవకార్యక్రమాలలో భాగంగా హన ుమాచా లీసాపారాయణములు,శ్రీగోదా లక్ష్మి అవ ్మవా ర్లక ు,సీతా రామహనుమ న్స్వామివార్లకు అష్టోత్తరశతనామార్చనలు,తిరుప్పావైపాశుర పఠనవ ులు,ప్రవచనములు,సప్త హారతులు,దైవనామస ్మరణ భజనలు,గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలలో శెట్టి రాజ కుమార్,సు దర్శనం ప్రసా దాచార ్యులు,మో హనకృష్ణ ాచార్య ులు,యాతవా కిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసా దాచా ర్యులు,చె ట్లూరి వాసుదేవాచార ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కనుల పండువగా శ్రీఅయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

కోరుట్ల, ప్రభాతవార్త





పట్టణంలోని కళాశాల మైదానం సమీపంలోని శ్రీదుర్గా దేవాలయం అష్టాదశ కలశ శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణకు, అయ్యప్పస్వామి దీక్షాపరుల క్షేమం కొరకు, సకల జనుల శ్రేయస్సుకై, లోక కళ్యాణార్థమై హంపీ పీఠాధిపతి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వామి ఆశీస్సులతో శ్రీదుర్గామాత ఆలయ అర్చకులు పాలెపు రాముశర్మ వైదిక నిర్వాహణలో పడిపూజ చేపట్టారు. ఆలయ ఆవరణలో గణపతి, సుబ్రహ్మణ్య, శ్రీఅయ్యప్పస్వామి ఉత్సమూర్తులకు పంచామృతాభిషేకాలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఆలయ ఆవరణలో చేపట్టిన పడిపూజ భక్తులు, అయ్యప్పస్వాముల నామస్మరణతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా పడిపూజ నిర్వాహకులు, కౌన్సిలర్ పెండెం గణేష్ మాట్లాడుతూ గడపలోనే కులం, గడపదాటితే హిందువులమన్నారు. పిల్లలకు చిన్ననాటి నుండి మన సంప్రదాయాల్ని నేర్పించాలని సూచించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అల్పహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గురుస్వాములు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కొత్తపేట్‌కు చేరిన శ్రీరాముని అక్షింతలు

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని కొత్తపేట్ గ్రామంలో ఆయోధ్య రామమందిర నిర్మాణంలో భాగంగాద శ్రీరాముడి అక్షింతలు గ్రామానికి చేరుకున్నాయి. ఈ సందర్భంగా శ్రీరాజరాజేవ్వరస్వామి నాగాలయం నుండి శ్రీసీతారామచంద్ర స్వామి వాల్మీకి ఆలయం నుండి నూతనంగా నిర్మించిన వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి అక్షింతలు మహిళలు మ ంగళహారతులతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేశం, ఉప సర్పంచ్ రాజశేఖర్, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

రాయికల్, ప్రభాతవార్త



పట్టణంతో పాటూ మండలానికి చెందిన 27మంది ఆడబిడ్డలకు రాయికల్ పట్టణ వర్తక సంఘంలో కళ్యాణలక్ష్మీ చెక్కులను జగిత్యాల ఎమె ్మల్యే సంజయ్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో రైతు సంక్షేమ పథకాలను కేసీఆర్ అమలు చేశారన్నారు. ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మీ , షాదీముబాకర్, కేసీఆర్ కిట్‌లు, బీడీ పెన్షన్‌లతో పాటూ ఎన్నో రకాల సంక్షేమ పథకాలు తీసుకువచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ కొత్త పాలన చేపట్టడం వారికి కొంత సమయం ఇస్తామని, పథకాలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, ఎంపీపీ సంధ్యారాణిసురేందర్, ఎఎంసీ చైర్మెన్ రాణిసాయికుమార్, వైస్ చైర్మెన్ రమాదేవి, నాయకులు మల్లారెడ్డి, మహేశ్వర్‌రావు, రాజిరెడ్డి, ఇంతియాజ్, రాజేష్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత

రాయికల్, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన ఇంద్రా గంగారాం ఇటీవల అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున 2002-03బ్యాచ్‌కు చెందిన తోటి విద్యార్థులు గంగారాం కుటుంబానికి అండగా నిలుస్తూ రూ. 77వేలు జమచేసి అతని కూతురు ఇంద్రాల కేశవర్ధిని పేర బ్యాంక్‌లో జమా చేశారు. 15సంవత్సరాల పాటూ సుకన్య సమృద్ధికి తామే చెల్లిస్తామన్నారు.

## ఇచ్చిన హామీలను మరువం

**ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కథలాపూర్, ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరువమని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వేములవాడ ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సిరికొండ, తక్కల్లిపల్లి గ్రామాల్లో ఎమె ్మల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించి, గ్రామంలోని వార్డుల్లో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరికొండ గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నానని, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఆరు పథకాలను ప్రతి ఇంటికి అందేలా కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ శ్వేతపత్రాన్ని ఎందుకు అడిగిందంటే అప్పు ఎతుందో అనే ప్రజలకు తెలియజేయడానికి అన్నారు. అనంతరం సిరికొండ గ్రామానికి చెందిన తిరుపతి తల్లి బాలమణి విద్యుత్ షాక్‌తో మృతి చెందగా రూ. 5లక్షల చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాండ్ల వీణస్వామి, పీసీసీ సభ్యులు తొట్ల అంజయ్య, మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీం, నాయకులు గంగాధర్, సత్యనారాయణ, శ్రీధర్, శ్రీహరి, సుదర్శన్, హఫీజ్, ముబిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయిబాబా ఆలయంలో అనాఘూష్టమి వ్రతం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయ పారాయణంలో భాగంగా మంగళవారం సామూహిక అనఘాష్టమి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం, గణపతిపూజ, పుణ్యాహవచనం, దత్తాత్రేయ స్వామికి క్షీరాభిషేకం, దత్తాత్రేయ హోమాలు నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అనూష, నిర్వాహకులు రజినీకాంత్, రంజిత్, అర్చకులు నారాయణశర్మ, రమేష్‌శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణాధ్యక్షునిగా బింగి వెంకటేష్

కోరుట్ల, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణాధ్యక్షునిగా పట్టణానికి చెందిన నాయకులు బింగి వెంకటేష్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ ఉత్తర్వులు జారీ చేశారు. నూతనంగా ఎన్నికైన వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని సీనియర్, జూనియర్ నాయకులు అనే తేడా లేకుండా అందరిని కలుపుకొని ముందుకు సాగుతూ రాబోయే పార్లమెంట్, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేసేందుకు పనిచేస్తానన్నారు. తన నియమాకానికి సహకరించిన ఎంపీ ధర్మపురి అరవింద్ , జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీతవెంకట్, సురభి నవీన్‌కుమార్, డాక్టర్ రఘు, మాజీ మున్సిపల్ చైర్మెన్ శీలం వేణు, ఇందూర్ జాయింట్ కన్వీనర్‌కు గుంటుక సదాశివ్‌లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# శ్రీదొంగ మల్లికార్జున స్వామి జాతర

**ప్రత్యేక పూజలు నిర్వహించుకున్న ఎమ్మెల్యే ఆది**

మేడిపల్లి, ప్రభాతవార్త

భీమారం మండలంలోని రాగోజిపేట్ గ్రామంలో శ్రీదొంగ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా మల్లికార్జున స్వామి మహోత్సవం జరుపుకోవడం గ్రామంలో ఆనవాయితీగా వస్తుంది. ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమె ్మల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ఈ ప్రాంతంలో పాడిపంటలు సమృద్ధిగా పండి, పశుసంపద బాగుండాలని, సకాలంలో వర్షాలు కరువాలన్నారు. అనంతరం మండలంలోని వెంక ట్రావ్‌పేట్‌కు చెందిన సురకంటి శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి, భీమారం అధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, నాయకులు నీరటి మల్లేశం, ముంజ కిషన్‌గౌడ్, విజయలింగమూర్తి, చారి, శంకర్, హరీష్, గంగాధర్, శంకర్, వినీత్, శ్రీకాంత్, గంగరాజం, రాజేశం, సయ్యద్, జీవన్‌రెడ్డి, చాంద్, అజయ్, మక్బుల్, శశి, గంగారెడ్డి, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 29 నుండి జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ఈనెల 29న ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,ధర్మపురి రోడ్డులో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన,క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు.జగిత్యాల జిల్లాకు సంబంధించిన కళాకారులు జానపద నృత్యం జానపద పాటలు గ్రూప్,సోలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని,దీంతోపాటు లైఫ్ స్కిల్ కాంపోనెంట్ (కథ రచన,పోస్టర్ మేకింగ్,భావ ప్రకటన,ఫోటోగ్రఫీ) పోటీలను నిర్వహించి ప్రతి అంశంలోని విజేతలను నిర్ణయించి జనవరి 6న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతున్నట్లు ఆయన తెలియజేశారు.పోటీల్లో పాల్గొనే యువతి యువకుల వయస్సు 15 సంవత్సరాలు నుండి 29 సంవత్సరాలలోపు ఉండాలని,పోటీలలో పాల్గొనే అంశానికి సంబంధించిన సామాగ్రిని కళాకారులు తమ వెంట తీసుకురావాలని సూచించారు.ఇతర సమాచారం కోసం జిల్లా యువజన,క్రీడల శాఖ కార్యాలయం లేదా 9704061725 నెంబర్‌కి ఫోన్‌చేసి సంప్రదించవలసిందిగా ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా దత్తాత్రి జయంతి వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :



దత్తాత్రి స్వామి జయంతి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరాన గల దత్తాత్రి స్వామి ఆలయంలో సోమవారం వేడుకల్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో వేద పండితులు ధ్వారం శ్రీపాద్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో స్వామివారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం వేదమంత్రోత్స వాలతో అభిషేకం హారతి తదితర పూజలు నిర్వహించారు.ఉదయం నుండి రాత్రి వరకు భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలలో పాల్గొన్నారు.దేవాలయంలో భక్తులు రాత్రి వేళలో భజన కార్యక్రమం నిర్వహించారు.

## ఓదెల మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర

ఓదెల, ప్రభాత వార్త:

భారతదేశ ప్రభుత్వం డిజిటల్ ఇండియా లో భాగంగా డిజిటల్ సాధికారత దిశగా, డిజిటల్ విజ్ఞాన ఆర్థిక వ్యవస్థగా మార్చే సంకల్పంతో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా ఓదెల మండలం భాయమ్మపల్లి, పోస్ట్ ఇందుర్తి, భీమిరిపల్లి, పోస్ట్ కెమెరా గ్రామాలకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భారతదేశ తపాలాశాఖకు సంబంధించిన వివిధ స్కీములు, సేవలు గురించి తెలిపారు. ఇందులో వివిధ పథకాలు అయినా ఆర్‌డి, ఎస్‌బి, ఎస్ఎస్‌ఏ, టిడి, ఎమ్ఎస్ఎస్‌సి, ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా జరిగే డిజిటల్ లావాదేవీలు, ఆధార్ అప్‌డేట్, పిఎం కిసాన్ డబ్బులు, ఎన్ఆర్ఈజిఎస్ డబ్బులు పోస్ట్ ఆఫీస్ ద్వారా తీసుకొనుట, వినియోగదారులు లబ్ధి పొందే పథకాలు, సేవలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఓ విద్యాసాగర్ జమ్మికుంట, విజేందర్ రెడ్డి బిపిఎం, భార్గవి బిపిఎం, రాజ్ కుమార్ ఏబిపిఎం, రవి ఏబిపిఎం తదితరులు పాల్గొన్నారు.



## విజ్ఞాన విహార యాత్రలో నెహ్రూ నగర్ విద్యార్థులు



సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 26, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలకు వెళ్లారు. రెండు రోజులు సెలవులు రావడంతో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుల బృందం విజ్ఞాన విహార యాత్రలకు వెళ్లారు. వరంగల్‌లోని వేయి స్తంభాల ఆలయం, భద్రకాళి ఆలయం, పాలంపేటలో ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ప్రపంచ వారసత్వ సంపదగా ఈ మధ్యనే యునెస్కో ద్వారా గుర్తించిన రామప్ప గుడి, లక్నవరం చెరువు, భద్రాచలంలోని శ్రీ రామచంద్రస్వామి దేవాలయం, గోదావరి నదిలో లాంచ్ ద్వారా పాపికొండల పర్యటన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగుల భాగ్యరేఖ మాట్లాడుతూ ఇలాంటి విజ్ఞాన విహార యాత్రల ద్వారా విద్యార్థులకు వినోదంతో పాటు వారిలో పరిశోధనాత్మక దృక్పథం ఏర్పడుతుందన్నారు. మానసిక వికాసంతో పాటు మన జాతి వారసత్వ సంపదపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రకృతి సౌందర్యాల భావన విద్యార్థుల్లో పెంపొందుతుందన్నారు. ఈ విహార యాత్రలో ఉపాధ్యాయులు రోమాల లచ్చయ్య, ద్యావనపల్లి పరమేశ్వర్, గుత్తికొండ రాజశేఖర్, కోడం భారతి, చిమ్మని సువర్ణ, కొలుగూరి రజిత విద్యార్థులు పాల్గొన్నారు.

## పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసిపి ఎడ్ల మహేష్

ఓదెల, ప్రభాత వార్త:

వార్షిక తనిఖీలలో భాగంగా పోత్కపల్లి పోలీస్ స్టేషన్ ని పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్ తనిఖీ చేశారు. మంగళవారం అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణ, పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్, బ్లూకోల్ట్, క్రైం టీం, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, స్టేషన్ రైటర్, క్రైమ్ రైటర్, ప్రాసెస్, సమన్స్, వారెంట్స్ ఆఫీసర్, సెక్షన్ ఇంచార్జ్, టెక్ టీం, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, ఎస్‌హెచ్ఓ వర్టికల్స్ పనితీరుని, సిసిటిఎన్ఎస్, టెక్‌డాటాం, అప్లికేషన్ల పనితీరుని తెలుసుకుని సిబ్బందికి తగు సూచనలు చేశారు. పెండింగ్ కేసుల ఫైల్స్, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ.... అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీ సాయంతో ఎటువంటి క్లిష్టతరమైన కేసులనైనా త్వరగా పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరిధిలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. 100 డయల్ ఫిర్యాదులపై తక్షణమే స్పందన ఉండాలని, బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై, గంజాయి మత్తు పదార్థాల పైనా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ఎస్ఐ శ్రీధర్ ని నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్, ఎస్ఐ శ్రీధర్ లు ఉన్నారు.





# జగిత్యాల వార్త



## ఘనంగా దత్త పౌర్ణమి వేడుకలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో దత్తపౌర్ణమిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు,మధ్యాహ్న హారతి,పల్లకి సేవా నిర్వహించారు.అనంతరం 500 మందికి పోను సత్యయ్య మహా అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ బాధ్యులు గుండేటి రమేష్,ఎనుగు ఆదిరెడ్డి,ఎల్లం శ్రీనివాస్,నార కట్ల మహిపాల్,చిట్యాల పెల్లి కళ్యాణ్,అగంతం మోహన్,ఎర్రోజు శ్రీధర్,బైరి సురేందర్,పూజారి నాగరాజు,శ్రీనివాస్,భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ విజేతకు సన్మానం

-ఆర్థిక సాయం అందజేసిన మున్నూరుకాపు అధ్యక్షుడు జక్కుల లింగన్న

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో మంగళవారం రోజున బాక్సింగ్‌డే సందర్భంగా ఇటీవల జరిగిన కిక్ బాక్సింగ్ విజేత నగునూరి హరీష్‌కు సన్మానం చేసిన బుగ్గారం మున్నూరుకాపు అధ్యక్షుడు జక్కుల లింగన్న అదే విధంగా త్వరలో ఢిల్లీలో జరిగే పోటీల్లో పాల్గొనేందుకు తన వంతుగా హరీష్‌కు ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే విధంగా ముందు జరిగే పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని మన గ్రామానికి మీ తల్లిదండ్రులకు పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నగునూరు నర్సా గౌడ్,నగనూరి రామకృష్ణ,ఇల్లందుల స్వామి,కొడిమ్యాల తిరుపతి,బిసగోని,తిరుపతి,నర్స గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన

చొప్పదండి ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లాపూర్ గ్రామానికి చెందిన పడిదం హరీష్, కొత్తూరు నాగేష్‌ల నేత్రాలను దానం చేశారు. చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, లయన్స్ క్లబ్ సభ్యులు నేత్రదానంపై అవగాహన కల్పించడంతో వారి నేత్రాలను నేత్రదానం చేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి వారికి మనోధైర్యంఇవ్వాలని భగవంతునికోరుతూ పుట్టెడు దుఃఖంలో కూడా నేత్ర దానం చేసిన వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి అధ్యక్షులు మహేశుని మల్లేశం, సభ్యులు కొల్లూరి జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు మెంబర్స్ కీలకపాత్ర పోషించాలి



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** ప్రజాపాలన కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు మెంబర్స్ కీలకపాత్ర పోషించాలని మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను ప్రజలకు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని ఇట్టి హామీలను అమలుపరచనున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఆరు గ్యారంటీల అమలును ప్రజాపాలన పేరుతో అమలు చేస్తున్న తరుణంలో మల్లాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీలలో కాంగ్రెస్ వార్డు మెంబర్లు కీలకపాత్ర వహించాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను 6 గ్యారంటీల అమలు విషయంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ముందుండి ప్రజాపాలన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లొమా సాధించిన ఇబ్రహీంపట్నం విద్యార్థి

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన హర్షవర్ధన్ అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లొమా సాధించినట్లు జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. జెకెఐ ఇండియా షోటోకాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి 9 మంది విద్యార్థులు జపాన్ బ్రౌన్ బెల్ట్ డిప్లొమా పరీక్షకు ఎంపికయ్యారు. కరాటే విద్యార్థులకు ఈనెల 25న జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, పరీక్షా నిర్వాహకులు రాపోలు సుదర్శన్, మాస్టర్ ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్‌లో నిర్వహించగా కరాటే బెల్ట్ పరీక్షలో మండల కేంద్రానికి చెందిన విద్యార్థి ఆర్.హర్షవర్ధన్ ఉత్తీర్ణత సాధించారు. అనంతరం మాస్టర్ రాపోలు సుదర్శన్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, బెల్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన శిక్షకులు ప్రవీణ్‌కుమార్, కరీంనగర్ డివిజనల్ ప్రధాన కరాటే కోచ్ సుంకె రాజు, కరాటే శిక్షకులు వంశీనాయుడు, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా అయ్యప్ప పడిపూజ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**





పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధ్వర్యంలో గూడెం గురుస్వామి పురుషోత్తమాచారి అయ్యప్ప పడిపూజను వేదమంత్రోచ్ఛరణాల మధ్య మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 26న జరిగే ఇట్టి పడిపూజ మహోత్సవంను అయ్యప్ప ఆలయ కమిటి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు, మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, కోరుట్ల చైర్మెన్ లావణ్య అనిల్, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, ప్రజలు, అయ్యప్ప దీక్షాపరులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన చొప్పరి భూమయ్య అనారోగ్యం కారణంగా మంగళవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను మంగళవారం ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, ఎంపిటిసి భూమి రాజేందర్, వార్డు మెంబర్‌లు దివ్య, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## బిజెపి మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా గోపిడి శ్రీనివాస్‌రెడ్డి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



బిజెపి మల్లాపూర్ మండలాధ్యక్షుడిగా గోపిడి శ్రీనివాస్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ మంగళవారం నియమక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు పదవి బాధ్యతలు అప్పగించిన ఎంపి అరి ్వింద్‌కు, జిల్లా అధ్యక్షుడు మొరపల్లి సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్ గౌడ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేత దిశగా కృషి చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తరించడంలో కృషి చేస్తానని తెలిపారు.

## రేగుంట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా భూమనందం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



మండలంలోని రేగుంట గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పొన్నం భూమనందంను కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి మంగళవారం నియమించారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నిమ్మల రాజు నియమకమయ్యారు. ఇట్టి నియమక ఉత్తర్వులను అందజేశారు. ఈమేరకు మండలాధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్తగా గ్రామశాఖ అధ్యక్షులను, మండల కమిటి సభ్యులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పన్నాల శేఖర్, మనోహర్, రాజేశం, ఏనుగు రాజు, జాఫర్, గణేష్, గంగాధర్, అజయ్, జలపతి, రాజేశం, రమేష్ పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## వైభవంగా దత్త జయంతి వేడుకలు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**





మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని ఓం శ్రీ సాయి దివ్య మందిర ఆలయంలో 11వ వార్షికోత్సవ జయంతి జాతరను ఆలయ కమిటి నిర్వాహకులు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు మునుగంటి మోహన్‌శర్మ, రవిశర్మల ఆధ్వర్యంలో ఉదయం దేవతా మూర్తులకు అభిషేకం నిర్వహించారు. నిత్యహోమం పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారికి పల్లకి సేవ, పాదసేవను అంగరంగ వైభవంగా జరిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అన్నదాతగా గంగుల పండిత్ గోదావరి దంపతులు అందించారు. వారిని ఆలయ కమిటి సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, ఉపసర్పంచ్ నేరేళ్ళ శ్రీధర్, ఆలయ కమిటి చైర్మెన్ బిజ్జారపు నవీన్, సభ్యులు పాలెపు రాజన్న, మకునూరి గంగాధర్, బండి నర్సయ్య, కొడగంటి లింబాద్రి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజనోత్సవాలను విజయవంతం చేయాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు ఈనెల 29న ఎస్‌కెఎన్‌ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ధర్మపురి రోడ్‌లో నిర్వహిస్తున్న తరుణంలో ఇట్టి ఉత్సవాలను యువ కళాకారులు సద్వినియోగం చేసుకోవాలని యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బొడ్డు రాజేష్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల అధికారి డా.కోరుకంటి రవికుమార్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాకు సంబంధించిన కళాకారులు జానపద నృత్యం, జానపద పాటలు, గ్రూప్ పోటీలు, సోలోపోటీలు నిర్వహించడం జరుగుతుదని తెలిపారు. వీటితో పాటు లైఫ్ స్కిల్ కంపానెంట్ (కథ రచన, పోస్టర్ మేకింగ్, భావ ప్రకటన, ఫోటో గ్రఫి) పోటీలను నిర్వహించి ప్రతి అంశంలోని విజేతలను నిర్ణయించి జనవరి 6న హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొనే యువతి యువకులకు వయస్సు 15సం.ల నుండి 29సం.ల లోపే ఉండాలని, పోటీల్లో పాల్గొనే ఆంశానికి సంబంధించిన సామాగ్రిని కళాకారులు తామే తీసుకవచ్చుకోవాలని తెలిపారు. అధిక సమాచారం కొరకు జిల్లా యువజన, క్రీడల శాఖ కార్యాలయంకు లేదా 9704061725ను సంప్రదించాలని కోరారు.

## సీసీ రోడ్లకు భూమి పూజ

**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలోని 9వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణాలకు మంగళవారం సర్పంచ్ గొల్లె కావేరి భూమేష్‌లు భూమి పూజ చేశారు. మూడు లక్షల ఎమ్మెల్సీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ సావిత్రమ్మ,మాజీ ఉపసర్పంచి ఎండి ఖలీల్,తొమ్మిదవ వార్డ్ మెంబర్ రంగు శ్రీలత తిరుపతి,మాజీ వార్డు సభ్యులతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలు

**తిరుమలగిరి 25 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ జన్మదిన వేడుకలను బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో అటల్ బీహార్ వాజ్‌పేయి జన్మదిన కార్యక్రమం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కడియం రామచంద్రయ్య మాట్లాడుతూ ఈ దేశానికి మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్‌పేయ్ అందించిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. దేశంలో ప్రోక్రన్య అను పరీక్షలు కార్గిల్ యుద్ధం తర్వాత దేశ అభ్యున్నతిని ఇనుమడింపజేశారని అన్నారు. ఈ రెండు అంశాలు ఆయన యొక్క ఉత్తమ అభివృద్ధిని నిదర్శనమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి



నాయకులు దీన్‌దయాళ్, కొండ సోమయ్య, చిరబోయిన హనుమంతు, సుభాష్‌రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్‌రెడ్డి, సోమిరెడ్డి, నిర్మాల మల్లయ్య, మూల వెంకట్‌రెడ్డి, వెల్పుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని అన్ని చర్చిలలో సోమవారం యేసుక్రీస్తు జన్మదినంను పురస్కరించుకోని క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొండమల్లేపల్లి మండల కేంద్రంలో దేవరకొండ రోడ్డులో గల షిలోహు చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి ఆధ్వర్యంలో మండలంలోని పెల్లిపాకల, చింతకుంట్ల, జూనుతల, అజ్మాపురం, పాల్వాయి, ముష్టిపల్లి గ్రామాలలోని చర్చిలలో కూడా పాస్టర్ల దైవ వర్తమానంతో క్రీస్తు జన్మదినానికి సంబంధించినటువంటి ప్రవచనాలను తెలుపుతూ ఏసుక్రీస్తు ఈ భూమికి మీదకి దేవుని కుమారునిగా పంపబడి భూమి మీద ఉన్నటువంటి పాపుల రక్షణ కోసం జన్మించారని



తెలిపారు. అదేవిధంగా అన్ని చర్చిల్లో క్రైస్తవ సోదరులు క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు దేవకుమార్, యేకుల సామ్యూల్, సాంసన్, పరమేష్, రవికుమార్, దామోదర్, యాదగిరి, స్టిఫెన్, యేకుల సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శాలిగౌరారం 25 ప్రభాతవార్త**



శాలిగౌరారం మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిలలో సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. శాలిగౌరారంలోని ప్రేయర్ పవర్ చర్చిలో ఫాదర్ తాందారి సీమోన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనలో ఎస్ఐ ఉప్పల సతీష్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కందాల సమరంరెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సిఎం.రెడ్డి, కూరం లింగయ్య, వెంకన్న, పుల్లూరి దేవేందర్, నరిగే నర్సింహా, కడారు అంజయ్య, బంటు బీరప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**తిరుమలగిరి 25 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎస్వీఆర్ గుండె ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు విని యోగించుకోవాలని లయన్స్ క్లబ్ కార్యదర్శి కందుకూరి లక్ష్మయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉదయం 10 గంటలకు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభిస్తారని ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో గుండెకు సంబంధించిన ఈసిజి, షుగర్, బిపి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**తిరుమలగిరి 25 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని కవనెంట్ చర్చిలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రిస్మస్ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తును ప్రత్యేక ప్రార్థనలతో ఆరాధిస్తూ విద్యుత్ కాంతుల మధ్యలో క్రిస్మస్ వేడుక కేక్‌ను పాస్టర్ ఐరుగు సంసోన్ కట్ చేశారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులు, వితంతువులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ సంసోన్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమమయుడు కనుక అందరూ ప్రేమ కలిగి కులమతాలకు అతీతంగా ప్రజలను వారి పాపముల నుండి విడిపించుటకు ఈ లోకంలో పశువుల పాకలో జన్మించాడని ఆయన పుట్టినరోజును క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకుంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రమేష్, ప్రభుదాస్, లింగాచారి, కందుకూరి యాదమ్మ, గణేష్, దుర్గప్రసాద్, ప్రవీణ్, నరేష్, ఉమేష్, చందు, పేరాల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బీహారి వాజ్‌పేయ్ జయంతి

**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**



భారత మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బీహారీ వాజ్‌పాయ్ జయంతిని కొండమల్లేపల్లి బిజెపి మండల అధ్యక్షులు బొడిగె సాంబ శివగౌడ్ అధ్యక్షతన కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ పాల్గొని వాజ్‌పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేతావత్ లాలునాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాలునాయక్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పాయ్ దేశ ప్రజలకు సేవలందించి మార్గదర్శిగా నిలిచారని అధికారం కంటే ఆదర్శాలు గొప్పవని నిరూపించిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, వనం జగదీశ్వర్, కొండమల్లేపల్లి ఎంపిటిసి చెనగోని శివగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి జితేందర్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరి, నగేష్, సీనియర్ నాయకులు మల్లేష్, అంజినాయక్, బిజెవైఎం నాయకులు భరత్, గోపి, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## సమాజంలో ఆరాధ్య ఫౌండేషన్ చేస్తున్న సేవలు మరువలేనివి

**తుంగతుర్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:**

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ 47వ జన్మదిన వేడుకలను ఆరాధ్య ఫౌండేషన్ మండలాధ్యక్షులు అంబటి రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పుట్టిన రోజు వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. అంబటి రాములు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో పేద ప్రజలకు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్‌లు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. . అయినప్పటికి ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు పలు మండలాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించే రానున్న రోజుల్లో చైర్మన్ అన్ని మండలాల్లో తిరుగుతూ జరిగిన సంఘటనపై మీడియా ముందుకు రానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ నియోజకవర్గ సభ్యులు గుగులోతు జైపాల్‌నాయక్, వాసం అభిలాష్, అంబటి ప్రసన్న, శ్రీనివాస్, జయకృష్ణ, రామకృష్ణ, వెంకటేష్, అశోక్, యశ్వంత్, అప్పి, సుమన్, నాగు, మోహన్, సుధాకర్, తల్లాడ శ్రీను, మాశెట్టి వెంకన్న, గట్టు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ రక్షణతోనే మనుస్మృతి భావాలను ప్రతిఘటించాలి

**మిర్యాలగూడ, డిసెంబర్ 25 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడెం సెంటర్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం మనుస్మృతి దహన దివాస్ కంట్రోల్‌తో పనిచేస్తున్న కేంద్ర బిజెపి సర్కార్ రాజ్యాంగం రద్దకు చేస్తున్న కుట్రలను తిప్పికొడుతూ మనుషుల మధ్య ద్వేషాన్ని నింపి అనైక్యతను సృష్టించిన మనుస్మృతిని భావాలను ప్రతిఘటించాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాములు అన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనుస్మృతి ఈ దేశంలో తిరిగి ప్రవేశపెట్టడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు కుట్రలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటి సభ్యులు బొల్లంపల్లి పాపారావు, సీనియర్ నాయకులు దున్న అవ్వాలు, నర్సింహ్మా, ఎర్రబెల్లి సందీప్, రాములు, కత్తుల నర్సింహ్మా, పోలేపల్లి మహేష్, సురేష్, సిద్ధు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**కొండమల్లేపల్లి 25 ప్రభాతవార్త**



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో సోమవారం హైదరాబాద్ రోడ్డులో ఒక బట్టల షాపు ముందు ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ వచ్చి కింద పడిపోగా స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ వీర బాబు అక్కడికి చేరుకోని అంబులెన్స్‌కి సమాచారం అందించి చికిత్స నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. చనిపోయిన వ్యక్తిని దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని మార్చురీ గదిలో భద్రపరిచారు. చనిపోయిన వ్యక్తి ఎవరో వివరాలు తెలియాల్సి ఉందని చనిపోయిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే ఆ వ్యక్తి వివరాల కోసం కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో సెల్ నెంబర్ 8712670226 కి సమాచారం ఇవ్వాలని ఎస్ఐ వీరబాబు తెలిపారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మీసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయంల ోమంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ ఆ ర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు

# ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




భారత కమ్యూనిస్ట్ పార్టీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో గోదావరిఖనిలో మంగళవారం సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు భవన్‌లో సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్, స్థానిక మెయిన్ చౌరస్తా వద్దనున్న పతాకాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోషిక మోహన్ ఆవిష్కరించారు. అనంతరం నాయకులు గోషిక మోహన్, గౌతం గోవర్ధన్, మడ్డి ఎల్లాగౌడ్, కనకరాజులు మాట్లాడారు. పేదల పక్షాన పోరాడిది ఎర్ర జెండా మాత్రమేనని అన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం పార్టీ మరిన్ని బలమైన ఉద్యమాలు నిర్మిస్తుందని అన్నారు.

సిపిఐ, ఎఐటియుసిలను కించపరిచే విధంగా మాట్లాడటం సరికాదు...

సిపిఐ, ఎఐటియుసిల మద్ధతు మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన రామగుండం ఎమ్మెల్యే సిపిఐ, ఎఐటియుసిలను విమర్శించడం సరైన విధానం కాదని కనకరాజ్ అన్నారు. గత ప్రభుత్వం యూనియన్‌లపై ఆధిపత్యం చలయిస్తూ సర్కారు సంఘంగా ఉందని విమర్శించిన ఎమ్మెల్యే ప్రస్తుతం అదే విధానాన్ని అనుసరించడం సరైంది కాదని అన్నారు. సింగరేణి ఎన్నికల్లో ఎర్ర జెండా విజయ కేతనాన్ని ఎగురవేస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, బి.కనకయ్య, టి.రమేష్ కుమార్, మార్క్సపురి సూర్య, రేణిగుండ్ల ప్రీతం, ఆసాల రమ, ఎర్రల రాజయ్య, శనిగరపు చంద్రశేఖర్, వడాల కనకరాజు, చిలుముల రాజయ్య తదితరులున్నారు.

# కమనీయం...రమనీయం....అమ్మవారి కళ్యాణ మహోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అమ్మవారి కళ్యాణ వేడుకలు కమనీయం రమణీయం అన్నట్లుగా వైభవోపేతంగా వేద పండితుల మంత్రోచ్చరణ మద్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నారాయణ వాణి హిరణ్య గర్భ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా అశేష భక్తజన సంద్రం మద్యన నిర్వహించారు. వేద పండితులు శ్రీ శ్రీ జగన్నాథం విష్ణువర్ధనాచార్యుల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కళ్యాణ వేడుకలలో పండితులు సింహచలం మురళీధరస్వామి పలువురు వేద పండితుల సమక్షంలో కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిర్వ హించిన కళ్యాణ మహోత్స వంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్మోహన్‌స్వామి, శ్రీ బాష్యం నవ్యకుమార్‌లు భక్తులకు ఆశీర్వచనాలను అందజేశారు. అంతకుముందు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించగా భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయినారు.

## అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు వారి ఆహ్వానం

### - అయోధ్య రామయ్య అక్షింతలు, ఆహ్వాన పత్రికల శోభయాత్ర

చొప్పదండి ప్రభాతవార్త:

అయోద్య రామ తీర్థ క్షేత్ర ట్రస్టు ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా అయోద్య శ్రీరామ చంద్రుని చెంత పూజగావింపబడిన అక్షింతలను ప్రతి ఇంటికి చేర్చే కార్యక్రమంలో భాగంగా అయోద్య నుండి వచ్చిన అక్షింతలతో బుధవారం చొప్పదండి పట్టణంలో శోభయాత్ర నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి కృష్ణ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 27న ఉదయం 9 గంటలకు భక్తాంజానేయ దేవాలయం మార్కెట్ రోడ్డు నుండి పట్టణంలోని పుర వీధుల గుండి ఊరేగింపుగా సీతారమ లక్ష్మణ ఆంజనేయ స్వాముల ఉత్సవ విగ్రహాలను, అక్షింతలను ఊరేగింపుగా శోభ యాత్ర నిర్వహించనున్నట్లు తెలి పారు. ఈ శోభయాత్ర అయోద్య ఆలయ నిర్మాణమునకు సహకరించిన దాతలకు భక్తులు ప్రతి ఇంటి నుండి మంగళహారతులతో స్వాగతం పలకగలరని కోరారు. అదేవిధంగా సాయి మహిళా సేవా సమితి సభ్యులు, జ్ఞాన సరస్వతి సేవా సమితి మహిళా సభ్యులు కోలాటలతో, హనుమాన్ సాయి, మార్కొండేయ భజన మండలి బృందాలచే బజనలతో శోభయాత్ర ఉండునని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందు బాందవులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## షిరిడి సాయిబాబా మందిరంలో ఘనంగా దత్త జయంతి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :





స్థానిక (బైపాస్ రోడ్డు) కృష్ణనగర్‌లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో దత్త జయంతి పురస్కరించుకొని 19-12-2023 మంగళవారం నుండి ఈ రోజు మంగళవారం వరకు 108 మంది భక్తులు దత్త పారాయణం చేశారు. మంగళ వారం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ తీగుళ్ల విషుశర్మ, ఆలయ ప్రధానా ర్చకులు వేణు మాధవ్, కార్యక్రమం క్రతువు ఎంతో వైభవంగా నిర్వహిం చారు. పారాయణం చేసిన భక్తుల స్వహస్తాలతో దత్త మూర్తులకు ఫల పంచామృత అభిషేకం జరిగింది. అనంతరం 2000 వేల మందికి అన్నదానం జరిగింది. ఈనాటి కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు డా.సతీష్‌కుమార్, నాగుల కిషన్‌గౌడ్, రాంకిషన్‌రావు, తవుటు రాంచంద్రం, రవిచంద్ర, కంచి కిషన్, మారుతిరావు, తిరుపతి గౌడ్, రాజలింగం, గంగాధర్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## చేతికి అందేంత ఎత్తులో ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలో చేతికి అందేంత ఎత్తులో జనావాసాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, బోరు బావి విద్యుత్ స్టాటర్ బాక్స్ పైకప్పు లేకుండా ఉన్న దృశ్యాలు మంగళవారం రోజున ప్రభాతవార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ప్రమాదపు అంచున ఉన్న ఈ సందర్భాలు చూసిన గ్రామస్థులు అబ్బో అంటున్నారు. ఇలా నిర్లక్ష్యంగా గ్రామపంచాయితీ, ట్రాన్స్‌కో శాఖ చూసి చూడనట్టు వదిలేస్తే జరిగే ప్రమాదాలకు బాధ్యులు ఎవరు అవుతారని రామంచ గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలకు అందేంత ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్, బోరు బావి స్టాటర్ బాక్స్ ఉన్నాయని తల్లిదండ్రులు భయపడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఎత్తులో గానీ చుట్టు కంచె గానీ ఉండేట్టు చూడాలని, స్టాటర్ బాక్సులకు పైకప్పు ఉండాలని కోరుతున్నారు.

## ఘనంగా దత్త జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దత్త పౌర్ణమి పురస్కరించుకుని దత్త జయంతి వేడుకలు మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రానికి చెందిన అయిత రమేష్ గుప్త స్వగృహంలోని మేడి చెట్టు ఆవరణలో దత్తాత్రేయుని జయంతి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే జయంతి వేడుకలను గ్రామ పురోహితుడు రాచర్ల పార్ధసారధి శర్మ మంత్రోచ్ఛరణలతో జయంతి వేడుకలు నిర్వహించగా, పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో జయంతి వేడుకలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. దాదాపు 20 ఏళ్లుగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నారు. జయంతి వేడుకలలో అయిం రమేష్ గుప్త, బొందుగుల అంజనేయులు గుప్తల కుటుంబ సభ్యులు పాల్గొని దత్తజయంతిని నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన శివనంద లహారిచే పారాయణం, అనంతరం అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు దత్త జయంతి వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా దత్త పౌర్ణమి పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు దత్తాత్రేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

### - రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామంలోని బస్టాండ్ ప్రాంతంలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొట్టిన సంఘటనలో దంపతులకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం కట్టలింగంపేట గ్రామానికి చెందిన మల్లారపు పోచయ్య మల్లవ్వ దంపతులు వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా, రుద్రంగి నుంచి అతివేగంగా వస్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ఇందులో మల్లవ్వ తలకు బలమైన గాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉంది. స్థానికుల సహాయంతో గాయపడ్డ వారిని కరీంనగర్‌లో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి, చికిత్స చేయిస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ప్రమాదానికి కారణమైన కారును స్టేషన్‌కు తరలించి పోలీసులు కేసు నమోదు చేశారు.

కరీంనగర్ వార్త

# ఘనంగా సీపీఐ 99వ ఆవిర్భావ వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



నిరంతరం కార్మిక, కర్షక శ్రేయస్సు కోసం, సమ సమాజ స్థాపన కోసం, మానవ జీవితంలో అంతరాలు లేని దోపిడీ రహిత సమాజం కోసం సీపీఐ నిరంతరం పనిచేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కరీంనగర్‌లోని సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌పై ఏర్పాటు చేసిన సీపీఐ పతాకాన్ని మర్రి వెంకటస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి మాట్లాడుతూ.. 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో సీపీఐ ఆవిర్భవించిందన్నారు. నాడు బ్రిటిష్ పాలకులు దేశాన్ని పరిపాలిస్తున్న తరుణంలో స్వాతంత్ర్యం నా జన్మ హక్కని, భారతదేశానికి బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి కావాలని దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో సీపీఐ నాయకత్వం ప్రత్యక్షంగా పాల్గొని అనేకమంది జైలు పాలైనారని తెలిపారు. అయినా మొక్కవోని ధైర్యంతో అనేక పోరాటాలు నిర్వహిం చడంతో సీపీఐ ముందుం దన్నారు. స్వాతంత్ర్యం సిద్ధిం చిన తర్వాత సీపీఐ అనేక నిర్భంధాలను ఎదుర్కొందని, దేశంలో అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, పని గంటలు తగ్గించాలని, పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా అనేక కార్మిక, ప్రజా ఉద్యమాలు నిర్వహించి ఎన్నో విజయాలను సాధించిదన్నారు. భారత దేశ రాజ్యాంగం ప్రకారం దేశంలో నివసిస్తున్న ప్రతి వ్యక్తికి కూడు, గుడ్డ, నీడ కావాలని, నేటికి పేదల పక్షాన అనేక పోరాటాలు ఒక్క సీపీఐ నిర్వహిస్తుందన్నారు. అలాంటి సీపీఐ పార్టీ 98 వసంతాలు పూర్తి చేసుకొని 99వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా దేశాన్ని చేయాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంను అపహాస్యం చేస్తూ దేశంలో కులాల వారిగా, మతాలవారీగా విభజించి పరిపాలిస్తున్న బీజేపీ, ఎన్‌డిఏకు వ్యతిరేకంగా సీపీఐ శ్రేణులు మరింత ప్రజలకు చేరువై ప్రజోద్యమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి కిన్నెర మల్లవ్వ, పైడిపెల్లి రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, నలువాల సదానందం, బూడిద సదాశివ, భోనగిరి మహేందర్, సిపిఐ నగర నాయకులు న్యాలపట్ల రాజు, కొట్టే అంజలి, చెంచల మురళి, తంగేళ్ల సంపత్, సాయవేని రాయమల్లు, నునావత్ శ్రీనివాస్, కొమురయ్య, నల్లగొండ శ్రీనివాస్, రమేష్, బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి టార్గెట్‌గా అడుగులు వేస్తున్న టిబిజికెఎస్

- బేషరతుగా ఎఐటియుసికి మద్ధతు
- కార్మిక వర్గంలో ఆసక్తి కరమైన చర్చ
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఐఎన్‌టియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త.





తెలంగాణ రాష్ట్రంలో సింగరేణి బొగ్గు గని సంస్థలో బుధవారం నాడు జరగనున్న కార్మిక సంఘాల గుర్తింపుఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారయ్యాయి. కాంగ్రెస్ పార్టీ అనుబంధ ఐఎన్‌టియుసి టార్గెట్‌గా బిఆర్ఎస్ అనుబంధ టిబిజికెఎస్ అడుగులు వేస్తుంది. రాష్ట్రంలో ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని కొల్పోయింది. దరిమిల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ లేబర్ యూనియన్ ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని ఎట్టి పరిస్థితుల్లోనూ ఐఎన్‌టియుసి గెలవకుండా ఉండాలని గులాబీ దండు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర రాజకీయాలను సింగరేణిలో ఛాలెంజ్‌గా తీసుకొని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నందు వల్ల సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా మొత్తంలో సిపిఐ అనుబంధ ఎఐటియుసికి బిఆర్ఎస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) బేషరతుగా మద్ధతు పలుకుతుంది. బెల్లంపల్లి ఏరియాలో అంతర్గత ఒక అవగాహన కుదిరినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అలాగే ఆర్జీ 1లో కూడా మంగళవారం సాయంత్రం, రాత్రి వరకు ఇరు వర్గాల మధ్య స్నేహపూర్వక ఒప్పందం కుదిరినట్లు తెలిసింది. దీంతో బహిరంగంగానే టిబిజికెఎస్ వారు ఎఐటియుసికి మద్ధతు పలుకుతున్నట్లు ప్రకటించారు. దీంతో గులాబీ జెండా వేసుకొని తిరిగి టిబిజికెఎస్ నాయకులు ఎఐటియుసి జెండా స్టార్ గుర్తుకు ఓటు వేయాలని తీర్మాణం చేశారు. ఆర్జీ 2, 3 ఏరియాల్లో కూడా ఐఎన్‌టియుసికి వ్యతిరేకంగా ఎఐటియుసిని గెలిపించాలని ఇరు వర్గాలు సమావేశం అయ్యాయి. ఏది ఏమైనా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకే ఈ పరిణామాలు జరిగి ఉంటాయని భావిస్తున్నారు. ఈ ఎన్నికల్లో టిబిజికెఎస్ ఓట్లను చీలిస్తే ఐఎన్‌టియుసి గెలుస్తుందని భావించి ఓట్లు చీల్చకుండా తమ మద్ధతును పూర్తి స్థాయిలో సిపిఐ అనుబంధ ఎఐటియుసికి ఇవ్వాలని టిబిజికెఎస్ నాయకత్వం ఆలోచించింది. టిబిజికెఎస్ నాయకత్వంలో ఉన్న ముగ్గురు ప్రముఖులు అధ్యక్షులు వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య నాలుగు రోజుల క్రితంవారి పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలుగా ఉన్న ఎమ్మెల్సీ కవిత సింగరేణి కార్మికులు ఆత్మ సాక్షితో టిబిజికెఎస్‌కు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. గత వారం రోజులుగా టిబిజికెఎస్ ప్రచారం నిలిచిపోయింది. చివరి నిమిషంలో కాంగ్రెస్ పార్టీని ప్రధాన శత్రువుగా భావించిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌ను ఓడించడమే ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని రాజకీయంగా ఈ ఎత్తుగడ వేసినట్లు కోల్‌బెల్ట్ ఏరియాకు చెందిన ప్రముఖులు భావిస్తున్నారు. సింగరేణి సంస్థలో బుధవారం జరిగే ఎన్నికల్లో 39,743 ఓట్లు ఉన్నాయి. ఇందులో ముఖాముఖి పోటీ కావడం రసవత్తరంగా తయారయ్యింది. కనీసం 15 నుంచి 16వేల ఓట్లు సాధించగలిగితే కంపెనీ ఓవరాల్ గుర్తింపు వస్తుందని కార్మిక సంఘాల నాయకులు లెక్కలు వేస్తున్నారు. డివిజన్ల స్థాయిలో ప్రాతినిధ్యం ఎలా ఉన్న ఓవరాల్ గుర్తింపు ఎవరికీ వస్తుందనేది అత్యంత ఆసక్తికరమైన చర్చ కార్మికుల్లో జరుగుతుంది. ఏది ఏమైనా ఈ ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి ప్రతిష్టాత్మకంగా తయారయ్యింది.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలలో పారమిత విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



ఇటీవల రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నంలో ఎస్‌జిఎఫ్ క్రీడల సమాఖ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో పారమిత ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి కె.అనిరుధ్ అండర్ 14 బాలుర విభాగంలో అత్యధిక ప్రతిభ కనబరచి కాంస్య పతకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించిన కె.అనిరుద్‌ని పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేశ్, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వియుఎం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, పీఈటీ వేణు, రాజశేఖర్, సాగర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి, ఎంపీలను కలిసిన సొమారపు లావణ్య అరుణ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్‌ను సొమారపు లావణ్య అరుణ్ కుమార్ దంపతులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాసన సభ ఎన్నికల్లో జరిగిన పరిణామాలను ఈ సందర్భంగా వారి దృష్టికి తీసుకెళ్లారు. నియోజక వర్గ, క్షేత్ర స్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయాలని వారికి కేంద్ర మంత్రి, ఎంపీ సూచించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు గీతామూర్తికి, జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోత్కపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ సదానందం హజరై మాట్లాడుతూ.... ఈ పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర నిజాం నవాబు రజాకార్లను తరిమికొట్టినటువంటి పార్టీ అని, లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి తెలంగాణ విముక్తి కోసం పోరాడినటువంటి పార్టీ అని పేర్కొన్నారు. సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మాట్లాడుతూ... భారతదేశ వ్యాప్తంగా ప్రతి గ్రామాన వాడవాడలా జెండా పండుగ చేయడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా దత్త జయంతి వేడుకలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:





హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, కమలాపూర్ మండలంలోని గ్రామాలలో మంగళవారం ఆలయంలో ఘనంగా దత్త జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు హజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం శ్రీ దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ దత్త జయంతి సందర్భంగా భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు శ్రీ శేష వరప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో ప్రముఖ శ్రీ దత్త పుణ్యక్షేత్రం గానుగాపూర్ నుండి తీసుకువచ్చిన దత్త పాదుకలను ఆలయంలో ఊరేగించి దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు ఆలయ ఆవరణలోని మేడివృక్షం వద్ద ఘనంగా నిర్వహించారు. దత్త జయంతి సందర్భంగా పూజలు చేసిన భక్తులకు ప్రణవ్ దత్త జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ ను గ్రామ సర్పంచ్ దేవేందర్ రావు, జక్కుల సదయ్య, రవీందర్ రావు, గ్రామశాఖ అధ్యక్షులు ఓదెలు, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, దేశిని ఐలయ్య గౌడ్, గణేష్, వీరేందర్, నాగరాజు, శ్రీధర్, రాజు, శ్రీను, ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల అరుణ, జుగురు సదానందం, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ విజయవంతం చేయండి

**ఎంపిడివో బాబు**

కమలాపూర్, ప్రభాత వార్త:



ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కమలాపూర్ మండలంలో పకడ్బందీగా నిర్వహించి ప్రజలు, లబ్ధిదారులు ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకుని విజయవంతం చేయాలని ఎంపిడివో బాబు అధికారులను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 28వ తేది నుండి జనవరి 6వ తేది వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు కమలాపూర్ ఎంపిడివో బాబు మండలంలోని అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా 5 గ్యారంటీల (మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలు) కోసం గ్రామ సభలు నిర్వహిస్తున్నామని, అర్హత కలిగిన వారు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని సామాజిక బాధ్యతగా పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆయన అన్నారు. దరఖాస్తులను అందజేసేందుకు గ్రామ సభలకు వచ్చే మహిళల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. గ్రామసభల వద్ద మౌళిక వసతులు కల్పించాలని ఎంపిడివో కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల నమోదుకు సలహా కేంద్రం ఏర్పాటు

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 సంక్షేమ పథకాల గ్యారంటీల నమోదుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్తూరి సాగర్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలో సలహా కేంద్రం ఏర్పాటు చేశారు. జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన 6 సంక్షేమ పథకాల గ్యారంటీల నమోదు సహాయ సలహా కేంద్రంలో ప్రజలకు ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రతి ఒక్క అంశంపై సంపూర్ణంగా అవగాహన కల్పించడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు కొత్తూరి సాగర్ తెలిపారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ను ప్రకటించిన 6 సంక్షేమ పథకాల గ్యారంటీల నమోదుకు 28వ తేదిన ఎటువంటి అనిశ్చితి ఏర్పడినా సలహా కేంద్రంలో సంప్రదించి సరైన నమోదుకు కాంగ్రెస్ పార్టీ నుండి మేము సహకరిస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగారావు, కొలుగూరి శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

## ఉప్పల్ రైల్వేస్టేషన్ అభివృద్ధికమిటీలో స్థానికులకు చోటు కల్పించాలి

**-కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకం శ్రీనివాస్**

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ రైల్వే స్టేషన్ అభివృద్ధి కమిటీలో స్టేషన్ కన్సల్టేటివ్ కమిటి పునర్నిర్మాణం నియామకంలో స్థానికంగా ఉన్న వాళ్ళకు చోటు కల్పించకపోవడం శోచనీయం అని కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ర్యాకం శ్రీనివాస్ అన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఉప్పల్ రైల్వే స్టేషన్ అభివృద్ధిలో ఎన్నో ఏళ్ళుగా స్థానికులు భాగస్వాములుగా ఉండి వివిధ రైలులను స్టేషన్ లో నిలిపేలా చేసి స్టేషన్ అభివృద్ధికి పాటుపడారు. కానీ ఇప్పుడు సెంట్రల్ రైల్వే ఏర్పాటు చేసిన కమిటీలో స్థానికులకు కాకుండా వేరే వాళ్ళకు భాగస్వామ్యం కల్పించడంను వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, తన మిత్రులకు స్థానం కల్పించి అధికార దర్పాన్ని ప్రదర్శించడం వ్యతిరేకిస్తున్నామన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపి బండి సంజయ్ చొరవ తీసుకుని వెంటనే కమిటిని రద్దు చేసి స్థానికులకు అవకాశం కల్పించమని తెలిపారు.

## రాజన్న హుండీ ఆదాయం కోటి 86లక్షల 42వేలు

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి 14 రోజుల హుండీలను మంగళవారం ఆలయ ఓపెన్ స్లాబ్‌పై లెక్కించారు. కోటి 86లక్షల 42వేల 950 రూపాయల నగదు రాగా, 360 గ్రాముల బంగారం, 14 కిలోల వెండి సమకూరిందని ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ పర్యవేక్షకులు, ఆలయ ఉద్యోగులు, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త

## మహా దివ్య పడిపూజ మహోత్సవం శరణు ఘోషతో మార్మోగిన అయ్యప్ప ఆలయం

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప ఆలయంలో మహా దివ్య పూజ మహోత్సవం వైభవంగా జరిగింది. లక్ష పుష్పార్చన కన్నుల పండుగగా కొనసాగింది. గురుస్వామి ఇందుర్తి జానకి రామారావు ఆధ్వర్యంలో ఎండిపల్లి మల్లారెడ్డి దంపతులు మహా దివ్య పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పడిపూజలో అయ్యప్ప స్వాములు భక్తి పాటలు, భజనలు అందరిని ఆకట్టుకోగా ఆలయం శరణు ఘోష తో మార్మోగింది. అనంతరం ఏర్పాటు చేసిన లక్ష పుష్పార్చన కార్యక్రమంలో భక్తులు అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్పకు పూలాభిషేకం నిర్వహించారు. 18 మెట్ల పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవా సమితి అధ్యక్షులు నేరేళ్ళ అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తౌటం కరుణాకర్, ఉపాధ్యక్షులు ఎండపల్లి మల్లారెడ్డి, నంగునూరి సాగర్ గుప్తా, కోశాధికారి మౌటం కుమార్‌స్వామి, కార్యదర్శి జక్కు కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శి విజయగిరి చంద్రసేనా, డైరెక్టర్లు, అయ్యప్ప భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైల్వే బోర్డ్ ఎస్సిసి మెంబర్ గా కట్కూరి అశోక్ రెడ్డి తో మరో నలుగురు నియామకం..

కమలాపూర్, ప్రభాత వార్త:



రైల్వే బోర్డ్ ఎస్సిసి మెంబర్ సభ్యులుగా మినిస్టర్ ఆఫ్ రైల్వేస్ కట్కూరి అశోక్ రెడ్డి తో పాటు మరో నలుగురు మాజీ ఎంపిపి మాట్ల రమేష్, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, మౌటం సంపత్ లను నియమించకమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామానికి చెందిన కట్కూరి అశోక్ రెడ్డి 2019లో కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఎన్నికలలో ప్రముఖ పాత్ర పోషించారు. అదే విధంగా 2021లో బిజెపి కమలాపూర్ మండల అధ్యక్షులుగా ఎన్నికైనా అశోక్ రెడ్డి అప్పుడు జరిగిన హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ ఉప ఎన్నికలలో తనదైన పాత్ర పోషించారు. ప్రస్తుతం కమలాపూర్ మండల అధ్యక్షులుగా కొనసాగుతూ పార్టీకి చేస్తున్న ఎనలేని కృషిని గుర్తించిన మినిస్టర్ ఆఫ్ రైల్వేస్ వారు అశోక్ రెడ్డిని రైల్వే బోర్డ్ ఎస్సిసి మెంబర్ సభ్యులుగా నియమించారు. రైల్వే బోర్డ్ ఎస్సిసి కమిటి సభ్యులుగా కమలాపూర్ మండలం నుంచి కట్కూరి అశోక్ రెడ్డి, మాజీ ఎంపిపి మాట్ల రమేష్, భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, మౌటం సంపత్ ల నియామకానికి సహకరించిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కి, మాజీ మంత్రి ఈటల రాజేందర్ కి, హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీమతి రావు పద్మకి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగారెడ్డి కిషన్ రెడ్డి, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశిని సదానందం గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు, అసెంబ్లీ కన్వీనర్ మోడల్ గౌతం రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పట్టణంలోని వైశ్య భవన్‌లో సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 116 మంది లబ్ధిదారులకు కోటి పదహారు లక్షల పదమూడు వేల నాలుగు వందల యాభై ఆరు రూపాయల విలువ గల కల్యాణ లక్ష్మి చెక్కులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల ప్రజల ప్రభుత్వం అని, ఆరు గ్యారెంటీలో సిఎం రేవంత్ రెడ్డి రెండు పథకాలను అమలు చేశారని, ఇంకో నాలుగు పథకాలను త్వరలోనే అమలు చేస్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పదని, తప్పకుండా అర్హులైన లబ్ధిదారులకు అన్ని పథకాలు వర్తిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, సింగల్ విండో చైర్మన శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సెలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తహశీల్దార్, రెవెన్యూ సిబ్బంది, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు అందిస్తాం

**- రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.
గోదావరిఖని, ప్రభాతవార్త.

గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల కనీసం ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు విలేకరులకు అందలేదని, త్వరలోనే విలేకరులకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు, ఇళ్ల స్థలాలు అందిస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రామగుండం ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ నేడు పాత్రికేయులుగా, జర్నలిస్టులుగా మీ సేవలు వెలకట్టలేనివని, కొన్ని సందర్భాల్లో ఆర్థిక పరిస్థితులు సహకరించకున్న సమాజంలో అనునిత్యం జరుగుతున్న సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తూ ప్రజా సమస్యలపై పరోక్షంగా పోరాటం చేస్తున్న విలేకరుల సేవలు మరువలేనివని అన్నారు. ఈ సమావేశంలో గోదావరిఖని ప్రెస్‌క్లబ్ కార్యవర్గం,



జర్నలిస్టులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈనెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన వార్డు సభలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అన్ని డివిజన్లలో ప్రజా పాలన వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నాలుగు డివిజన్లలో, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు మరో నాలుగు డివిజన్లలో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28న ఉదయం వేళ 1, 2, 3, 36, మధ్యాహ్నం వేళ 5, 6, 7, 8 డివిజ్లలో, ఈ నెల 29న ఉదయం 9, 10, 11, 12, మధ్యాహ్నం 13, 14, 15, 16, ఈ నెల 30న 17, 18, 19, 20, మధ్యాహ్నం 21, 22, 23, 24, జనవరి 2న ఉదయం 25, 26, 27, 28, మధ్యాహ్నం 29, 30, 31, 32, జనవరి 3న ఉదయం 33, 34, 35, 36, మధ్యాహ్నం 37, 38, 39, 40, జనవరి 4న ఉదయం 41, 42, 43, 44, మధ్యాహ్నం 45, 46, 47, 48, జనవరి 5న ఉదయం 49, 50, 4 డివిజన్లలో ఈ వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులతోపాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొంటారని, దరఖాస్తు ఫారాలు వార్డు సభకు ముందుగానే ఏరియా బిల్ కలెక్టర్, మహిళా సంఘం ఆర్‌పిల వద్ద ఉచితంగా లభిస్తాయని, దరఖాస్తు ఫారాలను పూరించి, ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను జత చేసి, ప్రజా పాలన వార్డు సభలో అందజేయాలని, దరఖాస్తులు పూరించడానికి అవసరమైన పక్షంలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు సహకరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు సది వ్వినియోగం చేసుకొని, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందాలని కోరారు.

# ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం సెస్ డైరెక్టర్‌గా సందుపట్ల అంజిరెడ్డి బాధ్యతలు స్వీకరించి, నేటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు ఈ సందర్భంగా ప్రజాప్ర తినిధులు, నాయకులు మాట్లా డుతూ ఈ సంవత్సర కాలంలో మండలంలో ఎన్నో ట్రాన్స్‌ఫార్మర్లు, మిడిల్ పోల్స్ అందిస్తూ రైతాంగానికి అందు బాటులో ఉంటూ పవర్ సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తూ, రైతులను, మండల ప్రజలను ప్రతీ ఒక్కరిని సమానత్వంతో చూసు కున్నారని అన్నారు. రాత్రి, పగలు, ఎండ, వాన అనే తేడా లేకుండా ఎక్కడ కరెంట్ సమస్య ఉన్న నేన్నా నంటూ వెంటనే అక్కడికి సెస్ సిబ్బందితో వెళ్లి సమస్యలను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి మరెన్నో సేవలను అందించాలని అన్నారు. ప్రజల్లో ప్రజా సేవకుడిగా మంచి పేరు పొందిన అంజిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డైరెక్టర్ మాట్లాడుతూ ముస్తాబాద్ మండల సెస్ డైరెక్టర్‌గా బాధ్యతలను అప్పగించినందుకు ప్రజలకు, రైతులకు ఎల్లవేళలా దగ్గరగా ఉంటూ సేవలు చేస్తానని అన్నారు.

# కొండగట్టు ఆలయంలో తప్పిపోయిన బాలుడిని అప్పగించిన ఏఎస్ఐ

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనం నిమిత్తం నిజామాబాద్ జిల్లాకు చెందిన అమృతాపురం గ్రామానికి చెందిన గుట్టపర్తి పల్లవి - సతీష్ కుటుంబ సభ్యులతో కలిసి రాగా ఆయన కుమారుడు సాత్విక్ (7) ఆలయంలో తప్పిపోగా వెంటనే అక్కడ అవుట్ పోస్ట్‌లో విధులు చేస్తున్న ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ కి సమాచారం అందించారు. ఈ మేరకు ఏఎస్ఐ తన సిబ్బందితో కలిసి ఆలయంలో మైక్ అనౌన్స్‌మెంట్‌తో పాటు గాలింపు చేపట్టి సదరు బాలుడు సాత్విక్ ఆచూకీ గుర్తుపట్టారు. దీంతో సదరు బాలుడిని ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ వారి తల్లిదండ్రులకు అప్పగించడంతో వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# పెద్దపల్లి వార్త



## స్పందన విద్యార్థులను అభినందించిన సిఐ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



గుంటూరు జిల్లా నంబూర్‌లో జరిగిన బాలోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులను సిఐ సూరం వేణుగోపాల్ ప్రత్యేకంగా అభినందించారు. ఏడవ తరగతి చదువుతున్న విహారిక లేఖ రచనలో మొదటి స్థానం లభించగా, ఆర్.శ్రీవైష్ణవికి కథ రచనలో ద్వితీయ స్థానం లభించింది. అలాగే పంజాబ్‌లో జరిగిన రెండవ జాతీయస్థాయి సెస్టోబాల్ టోర్నమెంట్‌లో పాల్గొన్న ఎం.శ్రీచరణ్‌ను వినయ్ కుమార్‌ను ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. అలాగే జనవరి 5వ తేదీ నుంచి ఏడో తేదీ వరకు హర్యానాలో జరుగబోయే జాతీయయ స్థాయి డార్జ్ బాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులను ఆర్.శ్రీవైష్ణవి, సంహిత్, రిషిత, కార్తీకేయను పూలబొకేలు అందజేసి అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణించాలని, ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని ఆ దిశగా పయనించాలని సిఐ సూరం వేణుగోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ రావు, సుహాసినీ, పోషకులు కుబీర్, నర్సింగ రావు తదితరులున్నారు.

## గుర్తింపు సంఘం ఎన్నికల ఏర్పాట్లు

**- సిబ్బందికి ఎన్నికల సామాగ్రి పంపిణీ**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఎఎల్‌సి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు రిటర్నింగ్ అధికారి, డివై సిఎల్‌సి హైదరాబాద్ డి.శ్రీనివాసులు పర్యవేక్షణలో సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఎఎల్‌సి (సి) చెన్నై, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎఎస్.శ్రవణన్ తెలిపారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జిఎం ఎల్‌వి.సూర్య నారాయణతో కలిసి ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేసి ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రొసిడింగ్ అధికారులకు, సిబ్బందికి సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం ఎన్నికల సిబ్బందిని పోలింగ్ సామగ్రితో పోలీసు వారి బందోబస్తుతో ప్రత్యేకమైన వాహనాలు ఏర్పాటు చేసి తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించారు. ఆర్జీ 2 ఏరియాలో మొత్తం 3556 మంది 6 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలకు పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్, సెక్యూరిటీ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ తెలిపారు. ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈఎన్నికలను రామగిరి తహశీల్దార్ రామచంద్రం పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమంలో ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆర్‌సి.ప్రమోద్ కుమార్, కో ఆర్డినేటర్ సరోజ్ కుమార్ ప్రదాన్ ఓఎస్ భువనేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ అమర్ కుమార్ మాఝీ జెటిఓ భువనేశ్వర్, అసిస్టెంట్ జి.ప్రశాంత్ ఎల్డీసీ ఆఫీస్ ఆఫ్ డివై సిఎల్‌సి హైదరాబాద్, ఎస్ఓటూజిఎం జి.రాజేంద్ర ప్రసాద్, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ప్రొసిడింగ్ అధికారులు, సిబ్బంది తదితరులున్నారు.



# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

తిపురారం,25,డిసెంబర్,ప్రభాతవార్త:



లోక రక్షకుడైన ఏసుప్రభువు జన్మదిన వేడుక సందర్భంగా నిర్వహించుకునే వేడుకలను సోమవారం మండల కేంద్రంతోపాటు పెద్ద దేవులపల్లి, బాబాసాయిపేట, అప్పలమ్మగూడెం, హర్యతండా ,తదితర గ్రామాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని రంగురంగుల విద్యుత్ దీపాలతో, నక్షత్రాలతో కూడిన ప్రత్యేకంగా అలంకరించిన ప్రార్థనామందిరాలలో క్రైస్తవ సోదరులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో వారు పాల్గొని పాపులను రక్షించేందుకు తన రక్తం చిందించి సిలువ వేయబడిన ఏసుప్రభువు అందరికీ దేవుడన్నారు. పరిశుద్ధాత్మతతో పాపులను నరక కూపంనుండి విడిపించి ముక్తి మార్గం ప్రసాదించే పరలోక దేవుడని స్తుతించారు. క్రైస్తవ సోదరులందరూ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని పరస్పరం అభినందనలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో పాస్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపిపి అనుముల పాండమ్మ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు కానుకలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి, చిలుముల శీను, శివ, తదితరులు పాల్గొన్నారు.బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

## ఆర్టీసీ బస్సు, బైక్‌ను ఢీ కొట్టిన లారీ

పెన్‌పహాడ్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

అతివేగంగా వస్తున్న లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆగిన ఆర్టీసీ బస్సును ఢీకొని అనంతరం ద్విచక్ర వాహన ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని లింగాల క్రాస్ రోడ్డు వద్ద సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట డిపో నుండి మిర్యాలగూడ వైపుకు బయలుదేరిన ఆర్టీసీ బస్సు నెంబర్ టీఎస్ 29 1969 ప్రయాణికులు దిగడం కోసం లింగాల క్రాస్ రోడ్డు వద్ద ఆగి ఉండగా వెనుక వైపు నుండి



సూర్యాపేట వద్ద రైస్ మిల్లు నుండి బయలుదేరిన నెంబర్ ఏపీ 27 వై 1179 గల లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో అతివేగంగా నడుపుతూ ఆగి ఉన్న బస్సు వెనకాల ఆగిన కారును ఢీకొని వెంటనే బస్సు ఢీకొని హుజూర్‌నగర్ నుండి సూర్యాపేట వైపు ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీ కొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇరువురిలో ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు పలువురికి స్వల్ప గాయాలు అయినట్లు ప్రయాణికులు తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు సమాచారాన్ని గోప్యంగా ఉంచడంలో ఆంతర్యం ఏమితో తెలియడం లేదని ఈ సంఘటన తెలిసిన పలువురు గుసగుసలాడుతున్నారు. గాయాలైన వ్యక్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

నూతనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

దొంగతనం కేసులో నిందితుడిని పట్టుకొని అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు స్థానిక ఎస్సై సిహెచ్ నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన మొగుల్ల వెంకన్న ఈ నెల 25వ తేదీ రాత్రి మండల కేంద్రంలోని శంబు లింగేశ్వర స్వామి ఆలయంలో ఉండిని పగల కొట్టి



అందులో ఉన్న డబ్బులను దొంగలించడంతో సోమవారం ఎర్రబాడు ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా నిందితుడు బస్టాండ్‌లో ఉండగా పోలీస్ వారిని చూసి అనుమానాస్పదముగా ఉండి పారిపోవుటకు ప్రయత్నం చేయగా అట్టి వ్యక్తిని పట్టుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారని ఎస్ఐ తెలిపారు. అతని వద్ద నుండి నగదు 2541 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును సూర్యాపేట డిఎస్పీ నాగభూషణం తుంగతుర్తి సీఐ బ్రహ్మమురారి పర్యవేక్షణలో ఎస్సై నరేష్ మల్లయ్య, నరేష్ శ్రీనివాస్, మన్సూలను డిఎస్పీ అభినందించారు.

## రాజాపేటలో వాజ్ పేయ్ జయంతి వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 99వ జయంతి సందర్భంగా సోమవారం రాజాపేట మండల కేంద్రంలో మహాత్మాగాంధీ కూడలి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా పండ్ల పంపిణీ కార్యక్రమం ఆసుపత్రులలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి, స్థానిక ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, జిల్లా ఓబీసీ మోర్చా చలమలపల్లి లక్ష్మణ్, గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు శ్రీను నాయక్, దాచేపల్లి శ్రీనివాస్, బూర్గు శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వినోద్, దిడ్డి సత్యనారాయణ, జన్నె సిద్దులు, శంకర్, మధు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మిర్యాలగూడ(నిడమనూరు),డిసెంబర్ 25 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వె ళ్లితే..నిడమనూరు మండలం ముకు ందాపురం గ్రామం 4నెం బర్ ఎన్ఎస్‌పి కెనాల్ వద్ద త్రిపురారం మండలం నీలా యిగూడెం గ్రామాని చెందిన ఇంజం నర్సిరెడ్డి(52) తన సొంత పనుల నిమిత్తం నిడమనూరు మండలం నారమ్మగూడెం ద్విచక్రవాహనంపై వెళ్లి వస్తు న్నాడు. అదే క్రమంలో ద్విచక్ర వాహనంపై రోడ్డు దాటుతుండగా లారీ



ఢీకొట్టడంతో అతనికి తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా అసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

తిపురారం,25,డిసెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మహేశ్వరపు జానకి రాములు కాలేయ వ్యాధితో బాధపడుతున్నాడు. స్థానిక సర్పంచ్ జొన్నలగడ్డ రమేష్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి , బాధితుడి భార్య జయలక్ష్మికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మండలంలోని దుగ్గేపల్లి గ్రామానికి చెందిన శంకరబోయి రమణ వైద్య ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త మేకల వెంకట్ 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమాలలో తిరుమలగిరి (సాగర్) వైస్ ఎంపిపి ఎడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజి ఎంపిపి బుర్రి రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, అబ్దుల్ కరీం, అనుముల మహేష్, శ్రవణ్,సంతోష్, కోటేష్, తదితరులు ఉన్నారు.

## మాజీమంత్రి పరామర్శ

నూతనకల్, డిసెంబర్ 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన జటంగి మల్లమ్మ దశ దిన కార్యక్రమంలో మాజీ మంత్రి వర్యులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి సోమవారం పాల్గొన్నారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొప్పుల వేణారెడ్డి, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, ఉప్పుల సురేష్, లింగయ్య, పన్నాల ఆశిరెడ్డి, మట్టపల్లి గంగయ్య, దండు సత్యనారాయణ, జటంగి వెంకన్న, జటంగి మల్లయ్య, బుచ్చిబాబు, లింగయ్య, రాజలింగం, గణేష్‌యాదవ్, మల్యాల లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యాలయంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి జయంతి సందర్భంగా సోమవారం బీజేపీ ఆత్మకూరు మండల పార్టీ కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి మండల పార్టీ అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి పూలమాల వేసి భాజపా వాళ్లు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, జిల్లా నాయకులు బొబ్బిలి ఇంద్రారెడ్డి, కాశీనాథ్, బండారు సత్యనారాయణ, మజ్జిగ నరేష్, బండి ఉప్పలయ్య, ఎల్ల అనిత సత్తిరెడ్డి, నాగం శేఖర్, తుమ్మల మల్లారెడ్డి, రెడ్డిలోడి వెంకటయ్య, రాగటి మచ్చగిరి, బబ్బురి లింగం, చిత్రలేఖ, శైలజ, రజిత, ఆంజనేయులు, సూర్యప్రకాష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీకాంత్ రాజు జన్మదిన వేడుకలు

మోత్కూర్ ప్రభాతవార్త:



ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాడోజు శ్రీకాంత్ రాజు జన్మదినోత్సవం పురస్కరించుకొని సోమవారం మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బర్రే కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక తేజ ఆసుపత్రి, శారద క్లినిక్‌లో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎలిమినేటి జహంగీర్, కల్వల నరేష్, బుంగపట్ల యాకయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు గనగాని నరసింహ, గౌరవ అధ్యక్షులు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్షులు కురిమేటి యాదయ్య, యూత్ జిల్లా నాయకులు నర్రే సురేష్, పోచం ఉపేందర్, ఫౌండేషన్ ప్రతినిధులు బాలెంల మధు, గోవర్ధన్, రవీందర్ రెడ్డి, నోముల రమేష్, చిలుక రాములు, దేవస్వామి, సురారం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాల ఆగాపే చర్చిలో క్రిస్మస్ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం జాల గ్రామంలో అగాపె చర్చిలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. శాంతి సౌభాగ్యం కోసం ఏసుప్రభు త్యాగమూర్తి ప్రపంచానికి వెలుగునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, మల్లారెడ్డి, చెవిటి జాన్, చెవిటి బాబు, చెవిటి ప్రభాకర్, ప్రవీణ్, కున్నాల వెంకటమ్మ, రామ్ రెడ్డి పాల్గొని చర్చిలో ప్రార్థన చేసారు.

# ముస్తాబాద్‌లో శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప శోభాయాత్ర





ముస్తాబాద్, ప్రభాతవార్త.

కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారం... తలచిన వారి కష్టాలను తొలగిస్తూ, సకల సమస్యలను పరిష్కరిస్తూ అందరినీ చల్లగా చూసే ఆ హరిహరుల తనయుడు ముద్దుమణికంఠుణి సహస్ర పట్టాభిషేక సహిత మహా మండల పడి పూజ మహోత్సవాలు ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో మూడు రోజుల పాటు నేత్ర పర్వంగా ఘనంగా సాగుతున్నాయి. ముస్తాబాద్ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 18వ గురుస్వామి చీటి జితేందర్ రావు స్వామి సహస్ర ఘటాభిషేక సహిత మహా మండల 18వ మహా మండల పడి పూజ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. సోమవారం నుంచి ఆలయ నిర్మాణ కర్త శాంతి స్వరూపలు శ్రీశ్రీశ్రీ రాజు గురుస్వామి పర్యవేక్షణలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం స్వామివారి శోభయాత్ర అత్యంత వైభవోపేతంగా సాగింది. రథంపై అయ్యప్ప ఉత్సవ మూర్తిని కొలువుదీర్చి స్వామివారి సంకీర్తనలు, అయ్యప్ప స్వాముల నృత్యాలు, కేరళ వాయిద్యాల మధ్య పట్టణ పురవీధుల గుండా శోభయాత్ర సాగింది. మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున మంగళహారులతో తరలి వచ్చి స్వామి వారికి ఘన స్వాగతం పలికారు. అయ్యప్పలు స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో హోరెత్తించగా, పట్టణ కేంద్రం అయ్యప్ప స్వామి ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయింది. అనంతరం సహకార సంఘం చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ఇంట్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మణికంఠునికి ఆభరణాలు అందించారు. తదుపరి అయ్యప్పలకు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి ఆభరణాలు సేవను పురవీధుల గుండా అచ్చం శబరి మల్లె మాదిరిగా ఆలయానికి తీసుకు వచ్చారు. బుధవారం గణపతి హోమం, స్వామివారికి అష్టాభిషేకం, కుంకుమార్చన, అంకరణ నిర్వహించనున్నారు. మధ్యాహ్నం ఎంపిపి జనగామ శరత్ రావు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. సాయంత్రం దీపాలంకరణ, అయ్యప్ప మహా మండల పడి పూజ కార్యక్రమం జరుగనున్నది. ఈ శోభయాత్రలో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షుడు అక్కరాజు శ్రీనివాస్, ఆలయ శాశ్వత అన్నదాన ప్రభువు నాగపూరి నర్సగౌడ్, అయ్యప్ప స్వాములు నర్సింగ రావు, కొండ యాదగిరి గౌడ్, డాకూరి నాగరాజు, మేరుగు అంజా గౌడ్, సంతోష్ చారి, మైలారం, శేఖర్, సంతోష్, నాగరాజు గౌడ్, అయ్యప్ప మాల దారులు, గ్రామ పుర ప్రముఖులు, మహిళలున్నారు.

# రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**– 150 ఎకరాలకు గుడి చెరువు నుంచి సాగునీరు విడుదల చేసిన ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రారాజుగా చూడటమే లక్ష్యంగా పని చేస్తుందని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. రాజన్న ఆలయ గుడి చెరువు కింద ఉన్నటువంటి 150 ఎకరాల ఆయకట్టుకు రెండవ పంట కోసం సాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ రోజు ఇరిగేషన్ అధికారుల సమక్షంలో ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా సాగునీరును విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గుడి చెరువు మంచినీటి విడుదల ద్వారా 150 ఎకరాల పంటలకు సాగునీరు అందించడంతోపాటు లక్ష్మీపురం చెరువు పూర్తిగా నిండి స్థానిక ప్రాంత ప్రజలకు భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తుందని, రైతులను రారాజులుగా చేయడమే తమ లక్ష్యం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని, నియోజక వర్గంలో



సాగునీటి రంగానికి ప్రత్యేక తోడ్పాటు అందిస్తామని, రైతులు పండించిన పంటలను ప్రభుత్వం మద్దతు ధరకు కొని రైతుల అభివృద్ధికి పాటు పడతామనిఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## బద్ది పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు క్యూలైన్లలో బోనాలు నెత్తిన పెట్టుకొని బారులు తీరారు. నైవేద్యం వండుకొని బోనం నెత్తిన పెట్టుకొని ఆట పాటలతో అమ్మవారి ఆలయానికి చేరుకొని భక్తులు బోనాలు సమర్పించుకున్నారు. బద్ది పోచమ్మకు భక్తులు ఒడి బియ్యం, కల్లు శాఖ పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీతో బద్ది పోచమ్మ ఆలయ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. అమ్మవారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది.

## ఇద్దరి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ రిమాండ్

**వేములవాడ, ప్రభాతవార్త.**ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన ఆటో డ్రైవర్ రాజును రిమాండ్ చేశామని రూరల్ సిఐ కృష్ణ ప్రసాద్ తెలిపారు. రైతు కూలీలను తరలిస్తుండగా, కోతి అడ్డం రావడంతో వేగంగా వస్తున్న ఆటో బోల్తాపడటంతో ఇద్దరు మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, ప్రమాదానికి కారణమైన డ్రైవర్ రాజును మంగళవారం రిమాండ్‌కు పంపించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ మాట్లాడుతూ వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు. వాహనాలు వేగంగా నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని అన్నారు.




# వేములవాడ వార్త

## నిరుపేద కుటుంబానికి మాజీ జడ్పిటిసి కోడి అంతయ్య ఆర్థిక సహాయం అందజేత

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన వంకాయల సుధాకర్ అనే వ్యక్తి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ జడ్పిటిసి తంగళ్ళపల్లి ఎంపిటిసి కోడి అంతయ్య ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా అంతయ్య మాట్లాడుతూ కుటుంబ పెద్దను కొల్పోవడం ఆ కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఆర్థిక సహాయం అందించిన కోడి అంతయ్యకు మృతుని కుటుంబ సభ్యులు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన వెంట బిఆర్ఎస్ నాయకులు కర్నె బాలయ్య, మోతే మహేష్ యాదవ్, తాటిపాముల శ్రీనివాస్ గౌడ్, గొడిశెల ఎల్లయ్య, బాలసాని శ్రీనివాస్, బాలసాని పరుశ రాములు, రేగుల దేవయ్య తదితరులున్నారు.

## రాళ్లపేటలో సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని రాళ్ళపేట గ్రామంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ నాయకులు మంగళవారం ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు సోమ నాగరాజు మాట్లాడుతూ సిపిఐ కమ్యూనిటీ పార్టీ ఆవిర్భవించిన 99 సంవత్సరాలలో అనేక మంది కమ్యూనిస్టులు దేశ స్వాతంత్రం కోసం పోరాటాలు, త్యాగాలు చేశారని అన్నారు. బ్రిటీష్ వారిని ఇండియా నుంచి వెళ్లగొట్టడంలో కమ్యూనిస్ట్ల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చరిత్రలో లిఖించదగినదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అధికారంలో పాలక పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో కమ్యూనిస్టులు దున్నేవానికి భూమి కావాలని పోరాటం చేయడం తప్ప, వేరే మార్గం లేదని అన్నారు. మతం పేరిట చిచ్చు పెడుతున్న బిజెపిని త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరుశ రాములు, సిపిఐ నాయకులు సోమనాగరాజు, సోమ ఎల్లయ్య, లక్ష్మీరాజం, గణేష్, రవి, ఎల్లయ్య, నరేందర్, సంజీవ్, నరేష్, కనకయ్య, నారాయణ, రాజయ్య తదితరులున్నారు.

# అంబరాన్నంటిన అయోధ్య అక్షింతల కలశాల శోభాయాత్ర

## -శ్రీరామనామంతో వీధివీధినా ఊరేగింపు



*నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

అయోధ్యలో నిర్మితమైన శ్రీరామమందిరంలో జనవరి 22న శ్రీరామవిగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేకపూజలుచేసిన అక్షింతల కలశాల శోభాయాత్ర మంగళవారం నేరేడుచర్లలో అంబర్నానంటింది. స్థానిక అన్నపూర్ణసమేత విశ్వేశ్వరాలయంలో వేదపండితులు నెమ్మని వెంకటరమణ, ఉగ్రదండి శివప్రసాద్ శర్మ, కృష్ణారావులు కలశాలకు ప్రత్యేకపూజలు, గణపతిపూజ నిర్వహించి ప్రతే ్యకంగా అలంకరించిన వాహనంలో అక్షింతల కలశాలను ఏర్పాటుచేసి స్థానిక శి వాలయంనుండి సన్నాయి, కోలాటాలు, బ్యాండ్ మేళాలతో పట్టణంలోని అన్నివీధుల్లో శ్రీరామజపంతో ఊరేగింపు నిర్వహించారు. కలశాల వాహనం ఆయా గృహాల ముందుకు రావడంతో మహిళలు వాహనం ముంగిట నీళ్లుపోసి మంగళహారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. కలశాల ఊరేగింపుతో వీధులు కోలా హలంగా సందడిగా శ్రీరామనామంతో మార్మోగింది. కాషాయకండువాలు ధరించి కాషాయజెండాలు చేతబూని భక్తులు ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ ఊరేగింపులో ఆర్ఎస్ఎస్ ప్రాంతీయసహప్రచారక్ నర్సి ంగ్, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, రాచకొండ చ ంద్రశేఖర్‌రావు, రాచకొండ రామ్మో హన్‌రావు, రాచకొండ రామకో టేశ్వరరావు, కొణతం సత్యనారాయణరెడ్డి, చల్లా శ్రీలతారెడ్డి, నాగండ్ల శ్రీధర్, తాళ్లూరి లక్ష్మినారాయణ, కొణతం సీతారాంరెడ్డి, కొణతం కృష్ణారెడ్డి, పాల్వాయి రమేష్, రాము, కొణతం ఆదిరెడ్డి, బాలవెంకటేశ్వర్లు, కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతాకోటేశ్వరరావు, రాచకొండ శ్రీనివాసరావు, గెల్లి శ్రీనివాస్, కొణతం నాగిరెడ్డి, గజ్జల కోటేశ్వరరావు, భువనగిరి అంజ య్య, ఊ టుకూరు నటరాజ్, ఉప్పల పుల్లయ ్య, పాల్వాయి గోపాలకృష్ణ, మాశెట్టి సైదయ ్య, తాళ్లూరు రమేష్, మాశెట్టి మోహన్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, ఆకారం వెంకటేశ్వర్లు, పత్తిపాటి విజయ్‌కుమార్, తాటికొండ శ్రీనివాసరెడ్డి, కొణతం లచ్చిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, చల్లా ప్రభా కర్‌రెడ్డి, బట్టు మధు, పొలిశెట్టి వెంకటేశ్వర్లు, రాగిరెడ్డి గోపాల్‌రెడ్డి, తడకమళ్ల పరమేశం, గోళ్ల సుధాకర్, యడవెల్లి వెంకటరెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, పులిజాల వెంకట రమణారావు, జెట్టి వెంకన్న, వినాయకరావు, ఇంజమూరి రాములు, నీల శ్రీను, గోళ్ల శ్రీను, సైదిరెడ్డి, నాగిరెడ్డి, కొప్పు లక్ష్మినారాయణగౌడ్ తదితరులు పా ల్గొన్నారు.

# వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డలో వేంచేసియున్న ఆదివరాహ లక్ష్మినృసింహవేణుగోపాలస్వామి ఆలయంలోధనుర్మాస ఉత్స వాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకంమరియు అష్టోత్తరశత నామావళి, స్వామి వారికి, అమ్మవారికి ఆళ్వారులకు మంగళశాసనాలు, 10వ పాశురతాత్పర్యం, తదుపరి తీర్థప్రసాదాలవినియోగం నిర్వహించారు. అదేవిధంగా దేవాలయంలోనిక్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివారికి 9వ పూజాకార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మణ్‌రావు, ఆలయ కమిటిచైర్మన్ గండు సైదులు, అర్చకులు ముడుంబై పరీష్ కుమారాచార్యులు, మనోహరాచార్యులు, ధర్మకర్తలు సురభికుశేల్, గువ్వల కిట్టయ్య, యరగాని గురవయ్య, రాగం లింగయ్య, యరగానిపూర్ణ, చిమట సోమలింగం, లింగయ్య, గోవిందరెడ్డి, మొగిలి మధు సూదన్ , వెంకటలక్ష్మి, ఎల్లయ ్య, కిరణ్‌గౌ డ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక విలువలున్న కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి మరణం తీరనిలోటు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

ఆదర్శ విలువలతో ఆధ్యాత్మికతతో సమాజసేవలో ముందుండే కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి మరణం సిపిఐపార్టీకి తీరనిలోటని రాష్ట్ర రైతుసంఘ ం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్న చం ద్రశేఖర్‌లు అన్నారు. మంగళవారం అకాల మరణం చెందిన సిపిఐ పార్టీ నాయకులు, రైస్ మిల్లర్ పశ్య వెంకటరెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పార్టీజెండాను కప్పి నివాళులు అర్పించివారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపాన్నితెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన విలువల కోసం ఎర్రజెండా నీడలో హుజూర్‌నగర్ ప్రాంతంలో పార్టీకోసం, పేద ప్రజలకోసం పోరాడిన వెంకటరెడ్డి అకాల మరణంచెందటం బాధాకరమనా న్నరు. విలువలున్న వ ్యక్తిగా ఒకవైపు ఆధ్యాత్మికత, మరోవైపు కమూ ్యనిజం పోరాటంకలిగిన నాయకుడిగా ఎంతో మంది ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. వెంకటరెడ్డి కుటుంబానికి పార్టీతరపున అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణకార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లావుల రాములు, నాయకులు కంబాల శ్రీనివాస్, అనంతు మల్లీశ్వరి, ఉస్తేల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాస్, జడ శ్రీనివాస , దొంతగాని సత్య నారాయణ, ఇందిరాల వెంకటేశ్వర్లు, సోమగాని కృష్ణ, జడ వెంకన్న, చినబోయిన సైదు లు, రైస్ మిల్లర్స్ నాయకులు ఏలూరి రాంబాబు, గుండా శ్రీనివాస్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మల్లికా రు ్జన్, ఎ ్రలిచింతల అంజిరెడ్డి, ఎండి. అజీజ్‌పాషా, సిపిఎం నాయకులు నాగారపు పాండు, దుగ్గి బ్రహ్మం, రాళ్లబండి వెంకట్రాజు తదితర నాయకులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ తరపున సంతాపం.. ఆదర్శ కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి మృతిపట్ల హుజూర్‌నగర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర ్యంలో ఆయన భౌతిక కాయంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, పట ్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వట్టికూటి మహేష్‌గౌడ్, సీనియర్ జర్నలిస్టులు ఎస్ఎం. రఫీ, పండ్ల నాగరాజు, కామళ్ల క్రాంతికుమార్, నక్క నరేష్, జట్టి తేజస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

*చింతలపాలెం డిసెంబర్ 26 ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని భారత కమ్యూనిస్ట్‌పార్టీ సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్స వ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది .సిపిఐ మండల, గ్రామ కమిటీల ఆధ్వ ర్యంలో ఏర్పాటుచేసిన వేడుకల్లో జిల్లా కార్యవర్గసభ్యుడు ఉస్తేల నారాయణరెడ్డి పాల్గొని సిపిఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్‌కట్ చేసి కార ్యకర్తల కు, సానుభూతిపరులకు సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్స వ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి చింతిరాల రవి, గ్రామ కార్యదర్శి దొంగలంకరాజు, నాయకులు చిత్తలూరి వీరబాబు, గోనె అంకయ్య, బ ాషా, జియాలుద్దీన్, తాళ్లూరి సత్యం, తోకల సైదులు, గంధం కొండ, మంగయ్య, చింతల కృ ష్ణ, లెని న్, రామారావు, ఏసు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని, నకిరేకల్ ఎమ్మెల్యే ఏముల వీరేశంను కలిసిన సర్పంచ్

*నూతనకల్, డిసెంబర్ 26, ప్రభాతవార్త*



మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సర్పంచ్ గోరుగంటి ఉషా రామ్ కిషన్‌రావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 6 గ్యారంటీ పథకాల అమలును నెరవేస్తూ ప్రతి లబ్దిదారునికి పథకాలను అందేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండల ప్రజలంతా ప్రజాపాలన గ్రామసభలను ఉపయోగించుకోవాలి

## -ఎంపిడివో ఇసాక్ హుస్సేన్

*మేళ్ళచెరువు డిసెంబర్ 26 ప్రభాతవార్త*

మండలంలోని ప్రజలంతా ఈనెల 28నుండి 6వరకు జరుగు ప్రజాపాలన గ్రామసభలను ఉపయోగించుకోవాలని మంగళవారం ఎంపిడివో మహ్మద్ ఇసాక్ హుస్సే న్ కోరారు. ఈనెల 28న ఎ ంక టరావ ూపు రం, రామాంజనేయతండాలలో, 29న నల్లబండగూడెం, యతిరా జపురంతండ, 30న మేళ్లచెరువు, రామాపురం, 2న కందిబండ, రేవూరు, 3న హేమ్లతండా, వేపలమాదారం, 4న వెల్లటూరు, కప్పలకుంటతండా, 5న మంగలికుంట తండా, ఎర్రగట్టుతండా మొత్తం మండలంలోని 14గ్రామపంచాయతీల పరిధిలోగల అన్నిగ్రామాల్లో రాష్ట ్ర ప్రభుత్వం నిరుపేదల ఆర్థికప్రగతిని పెంచేందుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలోప్రజలంతా పాల్గొని మహాలక్ష్మి, రై తుభరోసా, గ ృహజ్యోతి, ఇ ందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు దరఖాస్తులు ఇవ్వాలని, దరఖాస్తులకు బియ్యంకార్డ్, ఆధార్‌కార్డ్ జిరాక్ ్సలను జతపరచాలని కోరారు. ప్ర జాప్రతినిధుల ు, అన్నిశాఖల ఉద్యోగులు ప్రజాపాలన కార్యక్రమంపట్ల శ్రద్ద చూపాలని, మండల ప్రజలందరికీ న్యాయం చేయాలని కోరారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవం

*మఠంపల్లి డిసెంబర్ 26 ప్రభాతవార్త*



మండలకేంద్రంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్స వాన్ని ఆపార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ స్థూపంవద్ద జెండాను ఆవిష్కరించి అనంతరం పలువురు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో మొట్టమొదటి కమ్యూనిస్ట్ సెల్ నిర్మాణం జరిగిందని, ఆ నాటి నుండి ఇప్పటివరకు గత 99సంవత్స రాలుగా ప్రజలపక్షాన సిపిఐపార్టీ నిరంతరం పోరాడుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటుందని వారన్నారు. తెలంగాణ సాయుధపోరాటంలో 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టిన చరిత్ర సిపి ఐదనివారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండలకార్యదర్శి అమరారపుపున్నయ్య, దాశరథి రామకృష్ణ, సన్నిగుండ్ల జ ాను, క ంటుమట్టయ ్య, వల్లపుదాసు రావ ుయ్య, కోటిరెడ్డి, సయ్యద్, అలీబాబా, బాలసైదా , నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు

## - 4వేల మంది భక్తులకు అన్నదానం

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా మందిరంలో దత్త జయంతి ఉత్స వాల్లో భాగంగా రెండవరోజు దత్తాత్రేయ సా యి బాబా, మూల విరాట్‌లకు ప ంచామృతాలతో అభిషేకించి చామ ంతి, లి ల్లీ, గుల ాబి పూలతో పుష్పా ర్చన కార్యక్రమం, మంగ ళ తపుష ్ప నీరాజనం, విశేష పూజా కార్య క్రమాలు నిర్వహి ంచారు. అలాగే అన్నమయ ్యభజన బృందం ఆధ్వర ్యంలో భక్తి భజన కార ్యక్రమం నిర్వహించారు. అనంతరం 4వేల మందిభక్తులకు నిర్విరామంగా అన్నదాన కార్యక్రమం, మహిళ భక్తులచే నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్చకులు రెంటాల సతీష్‌శర్మ, ఆలయ సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వరరావు, ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, ఆకుల రాము, తండు సైదారత్నం, గుండా రమేష్, మాశెట్టి గోపయ్య, జూలకంటి అప్పా రావు, రా జ ్యలక్ష్మి, విజయలక్ష్మి, రజిని, పద ్మ, సుజాత , వెంకట లక్ష్మి, పద్మ , అరుణ, ఉమామహేశ్వరి, శోభ, అనురాధ, వరలక్ష్మి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 60 కేసుల్లో నిందితులకు రూ.70వేల 500ల జరిమానా

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 26 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ సివిల్ కోర్టుపరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపటం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం, పేకాటఆడటం, చిన్నచిన్న తగాదాల్లో నిం దితులకు మొత్తం 60కేసుల్లో రూ.70వేల 500లు జరిమానాలు విధిస్తూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్‌జడ్జి మారుతీప్రసాద్ మంగళవారం తీర్పు ప్రక టించారు. ఒక్క రోజులోనే 60కేసుల్లో తీరు ్పను ఇచ్చి ఆ కేసుల్లో వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వ ఖజానాకు జమచేయాలని తీర్పులో పేర్కొన్నారు.

మంథని వార్త

# అయోధ్యనుండి వచ్చిన అక్షింతలతో పట్టణంలో శోభయాత్ర

మంథని - ప్రభాతవార్త

అయోధ్య రామాలయం పూజించిన అక్షింతలు విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో మంథని పట్టణానికి తీసుకగా వాటిని మంగళవారం విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించి శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో భద్రపర్చారు. స్థానిక అయ్యప్పస్వామి దేవాలయం నుండి విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అక్షింతలను శోభాయాత్రగా కోలాటాలు నృత్యాలు చేసుకుంటూ అంబేద్కర్ చౌరస్తా, శ్రీపాదచౌక్, గాంధీచౌక్ మీదుగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయానికి చేరుకుంది. అక్షింతలను దేవాలయంలో పూజించి అక్కడ భద్రపరిచారు. ఈ





సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ అయోధ్య నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలను అత్యంత భక్తి శ్రద్దలతో పట్టణంలో శోభయాత్రతో నిర్వహించి శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో ఉంచటం జరిగిందన్నారు. ఈ అక్షింతలకు ఇక్కడ ప్రతిరోజు పూజలు, భజనలు చేసి మంథని ప్రాంతంలోని అన్ని గ్రామాలకు వీటిని పంపినీ చేయటం జరుగుతుందని ఆయన తెలిపారు. జనవరి 22వ తేదీన అయోధ్య రామాలయం ప్రారంభం రోజున టివిల్లో కార్యక్రమాన్ని వీక్షించి ఈ అక్షింతలను తలపైన వేసుకోవాలని మరికొన్ని అక్షింతలను నిల్వ ఉంచుకుని శుభకార్యములకు ఉపయోగించుకోవాలాన్నరు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్తు సభ్యులు గర్రెపల్లి వెంకన్న, స్వామిదో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా ముగిసిన దత్తాత్రేయ స్వామి నవరాత్ర ఉత్సవాలు

## చివరిరోజు వైభవంగా నిర్వహించిన అనఘదేవీ వత్రం

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని శ్రీ దత్తాత్రేయస్వామి దేవాలయంలో ఈనెల 18వ తేదీన ప్రారంభమైన దత్త నవరాత్రి ఉత్సవాలు మంగళవారం అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించిన అనఘాదేవీ వ్రతంతో ముగిసాయి. నవరాత్రుల సందర్భంగా ఈదేవాలయాన్ని మంథని పట్టణ ప్రజలే కాకుండా ఇతరప్రాంతాల నుండి అనేక మంది భక్తులు స్వామి వారిని దర్శింయకున్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కుటుంబానికి ఇలవేల్పుగా ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామిని శ్రీధర్‌బాబుతో పాటు అతని కుటుంబ సభ్యులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. చివరి రోజైన మంగళవారం గోదావరినది జలాలో అభిషేకం నిర్వహించిన అనంతరం నూతన వస్త్రాలతో అలంకరించారు. చివరిరోజు కావవటంతో అనఘదేవీ



వత్రం నిర్వహించి హోమగుండం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. రాత్రి స్వామివారిని పట్టణ పురవీధుల గుండా శోభాయాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు భక్తులు పాల్గొన్నారు.

## విజ్ఞన్నను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎద్దపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును మంగళవారం ఎలిగేడు మండలం శివపల్లిలోని ఆయన స్వగృహంలో విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు కందుకూరి ఈశ్వరచారి ఆధ్వర్యంలో కలిసి వేదమంత్రాలతో దీవించి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పండితులు పాల్గొన్నారు.

## నేడు ఎలిగేడుకు ఎమ్మెల్యే రాక

ఎలిగేడు,ప్రభాతవార్త :



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బుధవారం కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీకి హాజరవుతారని ఎలిగేడు తహసీల్దార్ జై.స్వర్ణ తెలిపారు. ఉదయం 10 గంటలకు మధురా ఫంక్షన్ హాల్‌లో చెక్కులు పంపిణీ చేస్తారని అధికారులు, లబ్దిదారులు, సకాలంలో హాజరుకావాలని కోరారు.

## సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో తిరుమల తిరుపతిదేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతములు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులందరూ కుటుంబ సమేతంగా సత్యనారాయణ వ్రతం వేద పండితులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు, ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు ఉపసర్పంచ్ కొప్పుల మహేష్, మెరుగు రమేష్, సింగిరెడ్డి నిశాంత్‌రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ప్రచార వక్త రామ్మోహన్‌రావు దంపతులు, కొంజర్ల వెంకటయ్య, గంగిపల్లి రవి, దీకొండ వెంకటేష్, మల్లెత్తుల కొమురయ్య, అందె శివప్రసాద్, గంప రమేష్, గంప శేఖర్, కొంజర్ల పవన్, సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక వ్యక్తి ఆత్మహత్య

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గొడిసెలపేట గ్రామానికి చెందిన వన్నెల చుక్కారెడ్డి తండ్రి రాజిరెడ్డి (52) సోమవారం రాత్రి ఏదో పురుగుల మందు తాగగా చికిత్స నిమిత్తం కరీంనగర్ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పగా చిక్సిత పొందుతూ మంగళవారం మరణించినట్లు వెల్గటూర్ రక్షక భట అధికారిణి కొక్కుల శ్వేత తెలిపారు. మృతుడు గత 5 సంవత్సరాల నుండి కడుపు నొప్పితో బాధ పడుతున్నాడని ఎన్ని మందులు వాడిన తగ్గకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆదివారం రాత్రి అదే కడుపునొప్పి బాధతో ఏదో పురుగుల మందు తాగగా వెంటనే ఆసుపత్రి తరలించినా ఫలితం లేకుండా పోయిందని ఎస్సై తెలిపారు. మృతుని భార్య వెన్నెల పద్మ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొక్కుల శ్వేత తెలిపారు.

## పోత్కపల్లిలో ఘనంగా సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల సిపిఐ కార్యదర్శి కోడం స్వామి ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పోత్కపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ తాండ్ర సదానందం హాజరై మాట్లాడుతూ.... ఈ పార్టీ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని, భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర నిజాం నవాబు రజాకార్లను తరిమికొట్టినటువంటి



పార్టీ అని, లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి తెలంగాణ విముక్తి కోసం పోరాడినటువంటి పార్టీ అని పేర్కొన్నారు. సిపిఐ ఓదెల మండల కార్యదర్శి కామ్రేడ్ కోడం స్వామి మాట్లాడుతూ... భారతదేశ వ్యాప్తంగా ప్రతి గ్రామాన వాడవాడలా జెండా పండుగ చేయడం జరుగుతోందని అన్నారు. కూనంనేని సాంబశివ రావు ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రజల పక్షాన పోరాడుతారని పిలుపునిస్తూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నుంచి వెళ్లి కామ్రేడ్ తాండ్ర సదానందం ని ఎంపిగా పోటీ చేయవలసిందిగా ఓదెల మండలం నుంచి విజ్ఞప్తి చేస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, పోత్కపల్లి గ్రామశాఖ కార్యదర్శి సమ్మెట నాగేందర్, ఓదెల శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, హరిపురం శాఖ కార్యదర్శి తుమ్మల సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తిలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కనగర్తి గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు సిపిఐ సీనియర్ నాయకులు మాట్లాడుతూ.... 1917 రష్యాలో విజయవంతమైన అక్టోబర్ సోషలిస్ట్ మహా విప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. దున్నేవాడిదే భూమి అనే నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సిపిఐ ది అని, దేశ సమగ్రత కోసం మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఉగ్రమూకలకు అడ్డుగా నిలిచింది సిపిఐ అని తెలిపారు. చట్టసభల్లో సీట్లు ఉన్న లేకపోయినా శ్రామిక జనావళి కోసం నిరంతరం పోరాడుతుందని, భవిష్యత్తు మార్క్స్ జానిదే అని ప్రజలు నమ్మే రోజు ముందుందని, దోపిడీ నుండి శ్రామిక వర్గం విముక్తి పొందే వరకు మేం మళ్ళీ తలెత్తుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి లక్ష్మణ్, లక్ష్మీరాజ్యం, తాళ్ళపల్లి వెంకట రాజు, పోచయ్య, తాళ్లపల్లి ఓదెలు, సారయ్య, నీల సంఘం నాయకులు రాంబాబు, మధురమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 30న జాతీయ లోక్ అదాలత్ న్యాయ సేవా సదస్సు

**- కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ కె.వెంకటేష్**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** ఈనెల 30న కరీంనగర్, హుజురాబాద్ కోర్టులలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రెటరీ కె.వెంకటేష్ తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ బిల్డింగ్‌లో జిల్లా సర్వీసెస్ సెక్రటరీ పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ, ఢిల్లీ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ కరీంనగర్, హుజురాబాద్ కోర్టులలో డిసెంబర్ 30 శనివారం నాడు జాతీయ న్యాయ సేవా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజీ చేసుకోదగిన 2021 క్రిమినల్, 350 సివిల్ కేసులను గుర్తించడం జరిగిందని, రాజీయే రాజమార్గంగా భావించే రెండు వర్గాల వారు లోక్ అదాలత్ ద్వారా వారి కేసులను సత్వరంగా పరిష్కరించుకోవాలని కోరారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదా సంబంధించిన కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ చట్టంకు సంబంధించిన కేసులు, బ్యాంకు కేసులు, చిట్ ఫండ్ కేసులను ఇరుపక్షాల సమ్మతితో పరిష్కరించబడునని అన్నారు. కేసుల తుది తీర్పు ద్వారా ఒక వర్గం వారు మాత్రమే గెలుస్తారని, రాజీపడడం ద్వారా ఇరువర్గాలు గెలుస్తారని, రాజీపడడం ద్వారా ఇరువర్గాలు గెలుస్తారని, రాజీ పడ్డ కేసులకు తిరిగి అప్పీలుకు వెళ్లే ఆస్కారం ఉండదని అన్నారు. లోక్ అదాలత్‌లో రాజీ పడడం వల్ల కోర్టు ఫీజు మొత్తం తిరిగి ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులలో చాలాన్‌తో పాటు జైలు శిక్ష వేసే అవకాశం ఉంటుందని, అలాంటి కేసులను కూడా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించి కొంతమేర వెసులుబాటు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## కమిటీ అవకాశం ఇస్తే ఆలయాన్ని అభివృద్ధి చేస్తా

**- వరదవెల్లి దత్తాత్రేయ స్వామిని దర్శించుకున్న ఎంపీ బండి సంజయ్**



**వేములవాడ, ప్రభాతవార్త:** వరదవెల్లి దత్తాత్రేయ ఆలయ కమిటీ అవకాశం ఇస్తే ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని పార్లమెంట్ సభ్యులు, బిజెపి జాతీయయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మంగళవారం వరదవెల్లిలో ఆయన పర్యటించి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా లయాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఇస్తే సాయశక్తుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంగా ప్రకటించడంతో ఆలయం పూర్తిగా నీటిలోనే ఉందని, భక్తులు దర్శించుకునేందుకు ఇబ్బందిగా ఉండటంతో తనవంతు బోటు ఏర్పాటు చేస్తానని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గంలో ఉన్నటువంటి ఈ ఆలయాన్ని దత్తత తీసుకుంటానని అన్నారు. స్వయంబుగా వెలిసిన వరదవెల్లి దత్తాత్రేయ స్వామి దార్మిక క్షేత్రంగా మంచి టూరిజం స్పాట్‌గా తయారు చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన పకడ్బంధీగా నిర్వహించాలి

**- జిల్లా, నియోజకవర్గ,మండల స్థాయిలో,అధికారుల నియమించాం**

**- జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** ప్రజా పాలన జిల్లా జగిత్యాల జిల్లాలో ప్రజా పాలన పకడ్బంధీగా నిర్వహించడానికి జిల్లా,నియోజకవర్గం,మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నిర్యమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.ప్రజా పాలన జిల్లా వ్యాప్తంగా నిర్వహించడానికి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర్‌ను నియమించాలని తెలిపారు. అలాగే కోరుట్ల,నియోజకవర్గానికి కోరుట్ల ఆర్డీవో ఎస్.రాజేశ్వర్, జగిత్యాల నియోజకవర్గానికి జగిత్యాల ఆర్డీవో కె.నరసింహమూర్తి, ధర్మపురి నియోజకవర్గానికి ఎస్సీ కార్పొరేషన్ ఈడి కె.లక్ష్మినారాయణ, చొప్పదండి నియోజకవర్గంకు జీ.శ్రీనివాస్‌రావు, వేములవాడ నియోజకవర్గానికి మెట్‌పల్లి ఆర్డీవో డి.మధులను ప్రత్యేక అధికారులుగా నియమించాలని తెలిపారు.అదే విధంగా జిల్లాలోని 18 మండలాలకు ఆయా తహశీల్దార్,మండల అభివృద్ధి అధికారులతో పాటు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. బీర్‌పూర్ మండలానికి సి.సుధీర్ ఎడిఎ,బుగ్గారం మండలానికి డి.ప్రకాష్, జిల్లా మార్కెటింగ్ అధికారి,ధర్మపురి మండలానికి ఎండి అబ్దుల్ రెహమాన్, జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్,గొల్లపల్లి మండలానికి ఎల్.సాయిబాబా, డిబిసిడివో,ఇబ్రహీం మండలానికి రఘువరన్,జెడ్పి సిఈవో,జగిత్యాల గ్రామీణ మండలానికి అప్జల్ హుస్సేన్ ఖాన్ ఇరిగేషన్ ఈఈ,జగిత్యాల అర్బన్ మండలానికి కె.రాజ్‌కుమార్ డిఎస్‌సిడివో,కథలాపూర్ మండలానికి బి.వెంకటేశ్వరరావు,జిల్లా అటవీ అధికారి,కొడిమ్యాల మండలానికి జె.ప్రతాప్‌సింగ్ డిఎచ్‌ఎస్‌వో,కోరుట్ల మండలానికి ఎం.శ్రీనివాస్,ఈఈరోడ్లు భవనాలు,మల్లాపూర్ మండలానికి పి.నరేష్ డిఆర్డీవో,మల్యాల మండలానికి పి.సురేష్,జిల్లా వ్యవసాయ అధికారి,మేడిపల్లి,భీమారం మండలాలకు ఎం.సత్యనారాయణ జిల్లా సహకార అధికారి,మెట్‌పల్లి మండలానికి భాస్కర్ జిల్లా సంక్షేమ అధికారి,పెగడపల్లి మండలానికి కె.వెంకటేశ్వరరావు, డివిఎచ్‌వో, రాయికల్ మండలానికి జగన్‌మోహన్,జిల్లా విద్యాశాఖ అధికారి, సారంగాపూర్ మండలానికి మిలింగ్ పంచాయతీ రాజ్ డివైఈఈ, వెల్గటూర్,ఎండపల్లి మండలాలకు బి.నారాయణ జిల్లా ఇంటర్మీడియట్ అధికారిలను నియమించాలని తెలిపారు.జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలకు కూడా ప్రత్యేక అధికారులను నియమించాలని,జగిత్యాల మున్సిపాలిటీకి బి.నరేష్,ఎడి డివిఎచ్‌వో,కోరుట్ల మున్సిపాలిటీకి విజయ్‌కుమార్ రాథోడ్,ఎడి మైనింగ్,మెట్‌పల్లి మున్సిపాలిటీకి ఎ.ప్రేమ్‌సాగర్,మిషన్ భగీరథ డిఈఈ,రాయికల్ మున్సిపాలిటీకి దేవేంధర్‌రెడ్డి,డిఆర్డీవో సహాయ మేనేజర్,ధర్మపురి మున్సిపాలిటీకి సిహెచ్ రోహిత్,మిషన్ భగీరథ డివైఈఈలను నియమిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజా పాలన గ్రామ, వార్డు సభలను కట్టుదిట్టంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ప్రజా పాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజా పాలన సభలు నిర్వహించి, ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్లు జె.అరుణశ్రీ, శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి ప్రజా పాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని, డిసెంబర్ 28 నుంచి జనవరి 26 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ మాట్లాడుతూ మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులు ముందస్తుగా దరఖాస్తు ఫారం నింపుకొని గ్రామ సభకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, గ్రామ సభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి ప్రజా పాలన సభ నిర్వహణకు సంబంధించి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జడ్పి సిఈవో శ్రీనివాస్, మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లు, గ్రామ నీటి సరఫరా శాఖ, పంచాయతీ రాజ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## నూతన సంవత్సర వేడుకలకు అనుమతి తప్పనిసరి

**- సిపి అభిషేక్ మొహంతి**



**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** డిసెంబర్ 31న నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించే ఈవెంట్స్, ప్రైవేటు పార్టీలకు, ఎటువంటి కార్యక్రమాలకైనా కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ముందస్తు అనుమతులు తప్పనిసరి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ఇటువంటి కార్యక్రమాలు గాని, పార్టీలు గాని, ముందస్తు అనుమతులు లేకుండా నిర్వహించిన, చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు పాల్పడిన చర్యలు తీసుకుంటమన్నారు. ప్రజా శాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం పలు సెక్షన్‌ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, వెల్కటూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364